ANN తెలుగు

Follow: @ANNTELUGU

07-10-2025

# మహా పత్రిక

మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 302 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM





## వచ్చేనెల 11న జూబ్లీహిల్స్ బైపోల్

### 13 నుండి నామినేషన్లు

### మూడు పార్టీలకు అగ్ని పరీక్షే..

అభ్యర్థిని ఖరారుచేసి.. జోరుమీదున్న కారుపార్టీ

కంటోన్మెంట్ మ్యాజిక్ రిపీట్ చేస్తామని అధికార కాంగ్రెస్ ధీమా

ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత నియోజకవర్గంలో ఛాలెంజ్

కేసీఆర్ రోడ్ షోలు.. కార్నర్ మీటింగ్ లకు బీఆర్ఎస్ ప్లాన్

**హైదరాబాద్,మహా**

తెలంగాణ రాష్ట్రంలో ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే నెల 11న జూబ్లిహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరగనుంది. వచ్చే నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నెల 13న జూబ్లిహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసి అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది.

### మూడుపార్టీలకు అగ్నిపరీక్ష

జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక మూడుపార్టీలకు అగ్నిపరీక్షే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళ తర్వాత జరుగుతున్న ఈ ఎన్నిక పార్టీపై ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే అవకాశముంది. వాస్తవానికి ఇది బిఆర్ఎస్ సిట్టింగ్ సీటు. ఈ సీటులో కాంగ్రెస్ గెలిస్తే బీఆర్ఎస్ గత కొన్ని మాసాలుగా చేస్తున్న విమర్శలన్నీ పటాపంచాలవుతాయి.

మిగతా 2లో

| జూబ్లీహిల్స్ ఉపఎన్నిక | |
|---|---|
| నోటిఫికేషన్ | అక్టోబర్-13 |
| నామినేషన్ల ఆఖరు | అక్టోబర్-21 |
| పోలింగ్ | నవంబర్-11 |
| కౌంటింగ్ | నవంబర్-14 |

**పంచ్ బాక్స్**

### ఈ విషయం చిన్న పిల్లోడికి కూడా తెలుసు

- సుప్రీంకోర్టు తీర్పు ముందే ఊహించాం
- దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏముంది?
- బీజేపీ చీఫ్ రామచందర్ రావు హాట్ కామెంట్స్



02

### కరోనా రోజులే బాగుండే..

- కాంగ్రెస్ సర్కార్ పై మల్లారెడ్డి వ్యాఖ్యలు



03

### బీసీకే జూబ్లీహిల్స్ టికెట్

- రెండు మూడు రోజుల్లో అభ్యర్థి పేరు ప్రకటిస్తాం
- డిసెంబర్ చివరి నాటికి పార్టీ పదవులు అన్ని భర్తీ చేస్తాం
- మీడియా చిట్ చాట్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



03



# రాష్ట్రానికి రూ.9000 కోట్ల పెట్టుబడులు

### తెలంగాణలో ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాల విస్తరణ

**సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమై ఎలీ లిల్లీ ప్రతినిధి బృందం**

- దేశంలో హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు కంపెనీ ప్రకటన
- ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే పాలసీ అనుసరిస్తున్నామన్న రేవంత్ రెడ్డి
- పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు అన్ని రకాలుగా మద్దతిస్తామని సీఎం హామీ

**హైదరాబాద్, మహా:** ఫార్మా రంగంలో దిగ్గజ సంస్థ ఎలి లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ కార్యకలాపాల విస్తరణ కోసం 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన ఎలీ లిల్లీ ప్రతినిధి బృందం అంగీకారం తెలియజేసింది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలి లిల్లీ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, సంస్థ ఇండియా ప్రెసిడెంట్ విన్స్‌లో టకర్‌తో పాటు ఇతర ప్రతినిధులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలను విస్తరించడానికి హైదరాబాద్ కేంద్రంగా కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ నిర్వహించనున్నట్టు ప్రకటించింది. అందుకోసం ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 9000 కోట్లు) భారీ మొత్తాన్ని వెచ్చించనుంది.

మిగతా 2లో

## హైకోర్టులో తేల్చుకోండి

### తేల్చేసిన సుప్రీం

బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ కొట్టివేత

స్టే ఇచ్చేందుకు నిరాకరణ..

తెలంగాణ సర్కార్‌కు బిగ్ రిలీఫ్

హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమన్న ధర్మాసనం

రేపు హైకోర్టులో విచారణ.. తీర్పుపై ఉత్కంఠ

02



## రాయదుర్గంలో ఎకరం @రూ.177 కోట్లు

వివరాలు 2లో






# రాష్ట్రానికి రూ.9000 కోట్ల పెట్టుబడులు

## తెలంగాణలో ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాల విస్తరణ

### సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమై ఎలీ లిల్లీ ప్రతినిధి బృందం

- దేశంలో హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు కంపెనీ ప్రకటన
- ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే పాలసీ అనుసరిస్తున్నామన్న రేవంత్ రెడ్డి
- పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు అన్ని రకాలుగా మద్దతిస్తామని సీఎం హామీ

(మొదటిపేజీ తరువాయి)

సీఎంతో చర్చల అనంతరం ఎలి లిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ ఎత్తున కార్యకలాపాలకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను విస్తరిస్తున్నట్టు తెలియజేసింది. కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ ద్వారా సంస్థ కార్యకలాపాలను హైదరాబాద్ నుంచి విస్తరించాలన్న నిర్ణయంపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంస్థను అభినందించారు. తెలంగాణపై విశ్వాసం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను ధన్యవాదాలు తెలిపారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మా హబ్‌గా ప్రఖ్యాతి గడించిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరాగాంధీ ఐడీపీఎల్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంతో ఫార్మా రంగం విస్తరించిందని గుర్తుచేశారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో దేశంలో 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని చెప్పారు.

**జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు..**

కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు. ఎలి లిల్లీ హైదరాబాద్ నుంచి వాణిజ్య కార్యకలాపాల్లో భాగంగా కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ ద్వారా రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలకు అవకాశం ఏర్పడుతుంది. అమెరికాకు చెందిన ఎలి లిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. ప్రధానంగా డయాబెటిస్, ఒబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. హైదరాబాద్‌లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలో గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే.

# వచ్చేనెల 11న జూబ్లీహిల్స్ బైపోల్

## 13 నుండి నామినేషన్లు

### మూడు పార్టీలకు అగ్ని పరీక్షే..

అభ్యర్థిని ఖరారుచేసి.. జోరుమీదున్న కారుపార్టీ

కంటోన్మెంట్ మ్యాజిక్ రిపీట్ చేస్తామని అధికార కాంగ్రెస్ ధీమా

ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత నియోజకవర్గంలో ఛాలెంజ్

కేసీఆర్ రోడ్ షోలు.. కార్నర్ మీటింగ్ లకు బీఆర్ఎస్ ప్లాన్

(మొదటిపేజీ తరువాయి)

అందుకే కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఎన్నికను ఛాలెంజ్ గా భావిస్తుండగా, 15 నుండి 20వేల మెజారిటీతో ఈ నియోజకవర్గం గెలుస్తామని కాంగ్రెస్ ధీమాగా చెబుతోంది. నియోజకవర్గంలో సీటు కోసం నవీన్‌యాదవ్, బొంతురామ్మోహన్, సీఎన్ రెడ్డి, కంజర్ల విజయలక్ష్మీ, అజహారుద్దీన్, మురళీ గౌడ్ తదితరులు ప్రయత్నిస్తున్నప్పటికీ నవీన్‌యాదవ్, బొంతురామ్మోహన్, సీఎన్ రెడ్డిలలో ఒకరికి సీటు దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే 42 శాతం బీసీ రిజర్వేషన్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకే టికెట్ కేటాయిస్తుందన్న ప్రచారంతో నవీన్,లేదా బొంతు రామ్మోహన్‌కు సీటు దక్కవచ్చని తెలుస్తోంది. అయితే మిగిలిన వారు వారి విజయానికి సహకరిస్తారా లేదా అనేది తెలియదు. అధికార పార్టీ కావడంతో తమ విజయం నల్లేరు మీద నడకే అని కాంగ్రెస్ భావిస్తోంది. అంతకు ముందు కంటోన్మెంట్‌లో సాధించిన విజయం స్థాయిలోనే విజయం సాధిస్తామని ఆ పార్టీ భావిస్తోంది. ఒక వేళ ఇక్కడ కాంగ్రెస్ విజయం సాధిస్తే రేవంత్ సర్కార్ తీసుకుంటున్న చర్యలకు ప్రజలనుంచి సానుకూలత లభించినట్లేనని చెప్పవచ్చు. అలాగే రానున్న ఎన్నికల్లో ఈ ప్రభావం తప్పకుండా ఉంటుంది.

**కేసీఆర్ ప్రచారం**

ఇక బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికను ఛాలెంజ్ గా తీసుకోగా.. ముందుగానే అభ్యర్థిని ఖరారుచేసి ప్రచారంలోకి దిగింది. మాజీమంత్రి హరీష్ రావు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టగా, కేటీఆర్ పలు బస్తీ సమావేశాల్లో పాల్గొన్నారు. అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి వచ్చే అవకాశముంది. కేసీఆర్ తో ఒక భారీ సభ లేదా రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లు జరపాలని ఆ పార్టీ ప్లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో బీఆర్ఎస్ బలంగా ఉందని, ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉంటుందని ఆ పార్టీనేతలు అంటున్నారు. సిట్టింగ్ సీటును కాపాడుకోవడం ఆ పార్టీకి సవాల్.

**బీజేపీకి ఛాలెంజ్**

బీజేపీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికను తేలికగా తీసుకోవడం లేదు. ఉపఎన్నికలో సత్తా చాటాలని బీజేపీ భావిస్తోంది. పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బైపోల్ కావడంతో ఆయనకు కూడా సవాల్ గా మారింది. హైదరాబాద్ నగర ప్రాంతాల్లో తమ బలాన్ని ప్రదర్శించేందుకు ఇది మంచి అవకాశంగా భావిస్తూ, పార్టీ నేతలు వ్యూహాత్మకంగా అభ్యర్థి ఎంపికపై దృష్టి సారిస్తున్నారు. బిజెపి చీఫ్ గా రామచంద్రరావు ఎన్నికైన తర్వాత ఇది తొలి సవాల్.




**బిజెపి మహిళా అభ్యర్థి వ్యూహం**

గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన లంకల దీపక్ రెడ్డి, జుటూరి కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, ఆకుల విజయ, అట్లూరి రామకృష్ణ టికెట్ రేసులో ముందు ఉన్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు నందమూరి సుహాసిని, సినీనటి జయసుధ, మాజీ గవర్నర్ దత్తాత్రేయ కూతురు బండారు విజయలక్ష్మి పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఇప్పటికే అభ్యర్థి ఎంపికపై ముగ్గురి తో బీజేపీ కమిటీ వేసింది. మంగళవారం ఆ కమిటీ అభిప్రాయ సేకరణ చేయనుంది. డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నేతలతో మాట్లాడి అభిప్రాయాలను సేకరించనుంది. అనంతరం బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఈ పేర్లపై చర్చించి.. కేంద్ర పార్టీకి పేర్లను పంపించనున్నారు. దీంతో బుధవారం సాయంత్రంలోగా అభ్యర్థి పేరు ఫైనల్ అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. బీఆర్ఎస్ మహిళా అభ్యర్థికి ఛాన్స్ ఇవ్వడంతో.. బీజేపీ కూడా ఆ దిశగానే ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు. ఫైనల్ గా ఏం జరుగుతుందో చూడాలి.

# ఈ విషయం చిన్న పిల్లోడికి కూడా తెలుసు

## సుప్రీంకోర్టు తీర్పు ముందే ఊహించాం

### దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏముంది?

### బీజేపీ చీఫ్ రామచందర్ రావు హాట్ కామెంట్స్

**హైదరాబాద్, మహా:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. దీనిపై తెలంగాణ బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పును మేము ముందే ఊహించామని ఆయన తెలిపారు. హైకోర్టులో పిటిషన్ విచారణ పెండింగ్‌లో ఉండగా సుప్రీం కోర్టు జోక్యం చేసుకోదని, ఈ విషయం చిన్న పిల్లోడికి కూడా తెలుసన్నారు. దాంట్లో కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులు సాధించింది ఏముంది? అని ఆయన విమర్శించారు.

**అది ఒక టెక్నికల్ ఇష్యూ..**


వారు ఆర్భాటంగా ఢిల్లీకి ఏదో సాధించినట్లు ఫీల్ అవుతున్నారని, తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని రామచందర్ రావు ఆరోపించారు. దీంట్లో వారు చేసిన ఘనకార్యం ఏమీ లేదని, అది ఒక టెక్నికల్ ఇష్యూ గా అభివర్ణించారు. ఓ వైపు హైకోర్టులో కేసు విచారణలో ఉండగా ఇక్కడకు ఎందుకు వచ్చారని సోమవారం సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టునే ఆశ్రయించాలని పిటిషనర్ తరపు లాయర్‌కు సుప్రీంకోర్టు సూచించింది.

# హైకోర్టులో తేల్చుకోండి

**ఢిల్లీ, మహా:** తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో రిలీఫ్ దక్కింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. హైకోర్టుకు వెళ్లి తేల్చుకోవాలని అత్యున్నత న్యాయస్థానం.. పిటిషనర్ వంగ గోపాల్ రెడ్డికి తెలిపింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం సూచించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ తరపు న్యాయవాది చెప్పారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. తర్వాత పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఈ క్రమంలో హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్టుగా చెప్పడంతో తమ పిటిషన్‌ను వెనక్కు తీసుకునేందుకు పిటిషనర్ తరపు న్యాయవాది అంగీకరించారు.

**హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్..**

ఇక రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థదవే, అభిషేక్ సింఘ్వీ, ఎడీఎన్ రావు హాజరయ్యారు. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు వెల్లడించారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్‌ను అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ.. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోపై స్టే ఇవ్వాలని గోపాల్‌రెడ్డి పిటిషన్ వేశారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయని చెప్పారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో ప్రస్తావించారు. ఇది చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో సుప్రీం కోర్టు వెళ్లగా.. అత్యున్నత న్యాయస్థానం తాజాగా పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్టుగా చెప్పింది. సుప్రీంకోర్టు విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరు అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణనుండగా తీవ్ర ఉత్కంఠగా మారింది.



# బీహార్‌లో మోగిన ఎన్నికల నగారా

## నవంబర్ 6,11న పోలింగ్

**ఢిల్లీ, మహా :** బీహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. వచ్చే నెల 6, 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి 17 నూతన సంస్కరణలు అమలు చేయనున్నట్లు తెలిపిన ఈసీ ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వినియోగిస్తున్నట్లు వివరించింది. 250 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అశ్వికదళాలతో గస్తీ నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వివరించారు. 7 రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉపఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించింది. బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. అందులో ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు 38, ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు 2 ఉన్నాయి. బిహార్‌లో 7.42 కోట్ల మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. పురుష ఓటర్లు 3.92 కోట్లు, మహిళా ఓటర్లు 3.50 కోట్లు ఉన్నారు.

# సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఢిల్లీ, మహా:** రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశంపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతున్నందున, అక్కడే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఢిల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఈ తీర్పుపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే నిర్ణయానికి రాష్ట్ర శాసనసభ ఆమోదం ఉందని ఆయన గుర్తుచేశారు. కొందరు కావాలనే బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవడానికి కోర్టులను ఆశ్రయిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడం హర్షణీయమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేసి తీరుతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# భారత నేవీలోకి కొత్త యుద్ధ నౌక

- విశాఖలో ఆండ్రోత్ నౌక జాతికి అంకితం
- భారత నౌకాదళం స్వదేశీకరణలో మరో మెట్టు
- లక్షద్వీప్ ద్వీప సమూహంలోని ఓ ద్వీపం పేరు ఈ నౌకకు

**విశాఖపట్నం,మహా:** భారత నౌకాదళం స్వదేశీకరణ ప్రయత్నాల్లో మరో మైలురాయిని అధిగమించింది. విశాఖ నేవల్ డాక్‌యార్డ్‌లో సోమవారం భారత నౌకాదళానికి చెందిన రెండో యాంటీసబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ నౌక 'ఆండ్రోత్'ను వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధర్కర్ జాతికి అంకితం చేశారు. సముద్రంలో శత్రు జలాంతర్గాముల భద్రతాపరమైన కార్యకలాపాలను అడ్డుకునే లక్ష్యంతో ఈ నూతన నౌకను రూపొందించారు. ఆండ్రోత్ అనే పేరును లక్షద్వీప్ ద్వీప సమూహంలోని ఒక ద్వీపం నుంచి ఎంపిక చేశారు. ఈ నౌకను కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ సంస్థ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించింది.

ఇటీవలి కాలంలో భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌకలైన అర్నాలా, నిస్తార్, ఉదయగిరి, నీలగిరి ప్రవేశించగా, తాజాగా ఆండ్రోత్ కూడా చేరడంతో సముద్ర భద్రతలో భారత నౌకాదళం మరింత బలోపేతం అవుతోంది. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధర్కర్ మాట్లాడుతూ, "స్వదేశీకరణ దిశగా ఇది భారత నౌకాదళానికి ఒక కీలక ముందడుగు. దేశీయ నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని ఇది ప్రతిబింబిస్తుంది," అని అన్నారు.



# సుప్రీంకోర్టులో షాకింగ్ ఘటన!

- సీజేఐ కోర్టు రూమ్‌లో హంగామా సృష్టించిన లాయర్
- జస్టిస్ బీఆర్ గవాయ్‌పై షూ విసిరేందుకు యత్నించిన లాయర్
- సనాతన ధర్మాన్ని అవమానిస్తే దేశం సహించబోదు అంటూ నినాదం.. అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఇలాంటి బెదిరింపులు నన్ను ప్రభావితం చేయలేవు: సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

**ఢిల్లీ, మహా:** సుప్రీంకోర్టులో సోమవారం సంచలన ఘటన చోటుచేసుకుంది. భారత దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఓ న్యాయవాది దాడికి యత్నించినట్టు సమాచారం. పలు నివేదికల ప్రకారం.. కోర్టు విచారణ సందర్భంలో సదరు న్యాయవాది డయాస్ వైపు దూసుకెళ్లారు. అనంతరం సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసే ఉద్దేశంతో తన షూని తీశారు. అదే సమయంలో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ న్యాయవాదిని అడ్డుకుని, అక్కడి నుంచి బయటకు తీసుకెళ్లిపోయారు. "సనాతన ధర్మానికి అగౌరవం జరగకుండా చూసుకుంటా," అని ఆ న్యాయవాది అరుస్తూ, బయటకు వెళ్లారు. ఇంత జరిగినప్పటికీ సీజేఐ జస్టిస్ గవాయ్ తన ఏకాగ్రతను కోల్పోలేదు. "ఇలాంటి వాటిని పట్టించుకోకండి. మనం మన దృష్టిని మరల్చకూడదు. ఇలాంటివి నన్ను ప్రభావితం చేయవు," అని సీజేఐ చాలా ప్రశాంతంగా స్పందించారు. అనంతరం కోర్టు కార్యకలాపాలను కొనసాగించారు.

**న్యాయవాది అలా ఎందుకు చేశారు?..**

అయితే గతంలో ధ్వంసానికి గురైన విష్ణుమూర్తి విగ్రహానికి చుట్టూ ఈ వ్యవహారం నెలకొందని తెలుస్తోంది. మధ్యప్రదేశ్‌లోని ఖజురాహోలో 7 అడుగుల విష్ణుమూర్తి విగ్రహం ధ్వంసమైంది. ఈ విషయంపై దాఖలైన కేసును కొన్ని రోజుల క్రితం కొట్టి వేస్తూ.. "ఏదో ఒకటి చేయమని వెళ్లి విగ్రహాన్నే అడగండి. మీరు విష్ణు మూర్తి మహా భక్తులు అని చెప్పుకుంటున్నారు. అలా అయితే వెళ్లి ప్రార్థన చేయండి. ఆ స్థలం ఆర్కియోలాజీ కిందకు వస్తుంది. ఏఎస్ఐ అనుమతులు ఇవ్వాలి," అని సీజేఐ అన్నారు.

# రాయదుర్గంలో ఎకరం @రూ.177 కోట్లు

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో రికార్డ్స్ బ్రేక్

### 7.67 ఎకరాల ల్యాండ్ పార్సిల్ దక్కించుకున్న ఎంఎస్ఎన్ రియాల్టీ



**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో రికార్డ్స్ బ్రేక్ అయ్యాయి. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ భూముల వేలానికి ఊహించని స్పందన వచ్చింది. ఎకరానికి ఏకంగా వంద కోట్లకు పైగా పలికింది. సోమవారం నిర్వహించిన వేలం పాటలో ఎకరానికి రూ.177 కోట్ల చొప్పున ఎంఎస్ఎన్ రియాల్టీ సంస్థ భూములను కొనుగోలు చేసింది. మొత్తం 7.67 ఎకరాల ల్యాండ్ పార్సిల్‌ను ఎంఎస్ఎన్ రియాల్టీ సంస్థ వేలంలో దక్కించుకుంది. ప్రారంభ ధరను టీజీఐఐసీ ఎకరాకు రూ.101 కోట్లుగా వేలం వేసింది. చివరకు ఒక ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున రాయదుర్గ్ నాలెడ్జ్ భూములను ఎంఎస్ఎన్ రియాల్టీ సంస్థ దక్కించుకుని రికార్డ్ క్రియేట్ చేసింది. దక్షిణ భారత దేశంలోని ఇది అత్యధిక ధరగా చెబుతున్నారు. గతంలో కోకాపేట నియోపోలిస్‌లో ఎకరా ధర రూ.100.75 కోట్లు పలికింది. నియోపోలిస్ వేలం రికార్డును రాయదుర్గం నాలెడ్జ్ సిటీ భూముల వేలం బ్రేక్ చేసింది. దక్షిణ భారత దేశంలోనే అత్యధిక ధరకు భూములు కొన్న సంస్థగా ఎంఎన్ఎస్ రియాల్టీ పేరు నిలిచిపోయింది. నాలెడ్జ్ సిటీలో కీలక ప్రాంతంలో ఉండడంతో ఈ భూములకు ఎంఎన్ఎస్ రియాల్టీ సంస్థ ఎక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు వెనుకాడలేదు.

# ఫ్రాన్స్ ప్రధాని సెబాస్టియన్ లెకోర్ను రాజీనామా

## క్యాబినెట్ కూర్పుపై విమర్శలు.. నెలలోపే రిజైన్

**పారిస్:** ఫ్రాన్స్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. కొత్త ప్రధాని సెబాస్టియన్ లెకోర్ను ప్రధాని పదవికి సోమవారం రాజీనామా చేశారు. సెప్టెంబర్ 9న పదవిని చేపట్టిన ఆయన నెలలోపే రాజీనామా చేయాల్సి వచ్చింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్‌కు అత్యంత సన్నిహితుడిగా సెబాస్టియన్‌కు పేరుంది. సెబాస్టియన్ ఆదివారం కొత్త క్యాబినెట్‌ను ఏర్పాటు చేయగా.. కూర్పుపై రాజకీయంగా విమర్శలు వచ్చాయి. దీంతో నియామకాలు జరిగిన కొన్ని గంటల్లోనే రాజీనామా చేయాల్సి వచ్చింది. దానిని మెక్రాన్ కూడా ఆమోదించారు. బడ్జెట్ సమస్యలు, ఉక్రెయిన్ యుద్ధం, గాజా పరిస్థితి, అమెరికా అధ్యక్షుడి విధానాలతో ఏర్పడ్డ గందరగోళం కారణంగా ఫ్రాన్స్ ఇప్పటికే అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. అవే రాజకీయ అనిశ్చితికి దారి తీశాయి. ఇక ఫ్రాన్స్‌లో సెబాస్టియన్‌తో కలిపి రెండేళ్లలో ఐదుగురు ప్రధానులు రాజీనామా చేయడం గమనార్హం.



# బీసీకే జూబ్లీహిల్స్ టికెట్

- రెండు మూడు రోజుల్లో అభ్యర్థి పేరు ప్రకటిస్తాం
- డిసెంబర్ చివరి నాటికి పార్టీ పదవులు అన్ని భర్తీ చేస్తాం
- మీడియా చిట్ చాట్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, మహా:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలైన వేళ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీసీ నాయకుడికే టికెట్ వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో టికెట్ ఖరారు చేసి అధికారికంగా ప్రకటించే అవకాశముందన్నారు. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత ఔత్సాహిక అభ్యర్థుల జాబితాను ఏఐసీసీకి పంపిస్తామని ఆయన పేర్కొన్నారు. సోమవారం హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మహేష్ గౌడ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. ముగ్గురు ఇన్‌చార్జ్ మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, జీ వివేక్ వెంకటస్వామి రిపోర్టు ఆధారంగా అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలిచిన విధంగానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధిస్తామని మహేశ్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

**త్వరలోనే కామారెడ్డిలో బహిరంగ సభ..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా పాలనకు మధ్య ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టడం ఖాయమని అన్నారు. సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విషయంలో మంత్రి పొన్నం వ్యాఖ్యలను వక్రీకరించారని, అసత్య ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. రాష్ట్రంలో డిసెంబర్ చివరి నాటికి పార్టీ పదవులు అన్ని భర్తీ చేస్తామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు ముందే ఊహించామన్నారు. బీసీ డిక్లరేషన్ అమలుపై త్వరలోనే కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుందన్నారు. రెండు మూడు రోజుల్లో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ముగ్గురు మంత్రులతో కలిసి జూబ్లీహిల్స్‌లో బస్తీ బాట చేపట్టి, ప్రభుత్వ అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తామని చెప్పారు. స్థానిక పరిస్థితుల బట్టి లోకల్ బాడీ ఎన్నికల్లో సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తామన్నారు. ఎంఐఎం మద్దతు విషయమై చర్చించాల్సి ఉందని మహేష్ గౌడ్ అన్నారు.

# ప్రతి భారతీయుడికి కోపం తెప్పించింది..



- జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆగ్రహం

**ఢిల్లీ, మహా:** సుప్రీంకోర్టులో ఒక కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఒక న్యాయవాది దాడికి ప్రయత్నించడాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ చర్య దేశవాసులందరికీ ఆగ్రహం కలిగించిందని అన్నారు. దాడి ఘటనపై సీజేఐకి ప్రధాని ఫోన్ చేసి మాట్లాడారు. అనంతరం ఈ విషయాన్ని ఒక ట్వీట్‌లో మోదీ తెలియజేశారు. 'సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌తో మాట్లాడాను. సుప్రీంకోర్టులో ఆయనపై జరిగిన దాడి దేశ పౌరులందరికీ ఆగ్రహం కలిగించింది. ఇలాంటి బాధ్యతారాహిత్య చర్యలకు మన సమాజంలో చోటు లేదు. ఇది పూర్తిగా ఖండించాల్సిన చర్య' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. తనపై దాడికి ప్రయత్నం జరిగినా నిబ్బరంగా వ్యవహరించిన సీజేఐని ప్రధాని అభినందించారు. న్యాయం పట్ల సీజేఐకు ఉన్న నిబద్ధత ప్రశంసనీయమని, రాజ్యాంగ స్ఫూర్తి మరింత పటిష్టమైందని అన్నారు.



## పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి, మహా :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం చల్లూరు గ్రామ పల్లె దవాఖానా ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి, సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యారని అడిగి తెలుసుకున్నారు..పల్లె దవాఖాన కి వైద్యం కోసం వచ్చిన వృద్ధులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏ వైద్యం కోసం ఆసుపత్రి కి వచ్చారని, మందులు ఇస్తున్నారా , దవాఖాన లో మీరు వచ్చినప్పుడు సిబ్బంది అందరు ఉన్నారా, వెంటనే చికిత్స అందించారా అని అడిగి తెలుసుకున్నారు. పరిసరాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పల్లె దవాఖాన చుట్టూ పిచ్చి మొక్కలు బాగా పెరిగి ఉండటంతో వెంటనే చెట్లను తొలగించి శుభ్రంగా చేయాలని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

**యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి, మహా:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం నాడు రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని. అవి ఏఏ దశలలో ఇండ్ల పనులు పూర్తి కావచ్చాయని పరిశీలించారు. లబ్ధిదారులు అందరూ వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు.



## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు

**యాదాద్రి భువనగిరి, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం నాడు కలిశారు ముగ్గురు ఎమ్మెల్యేలు దసరా సందర్భంగా మర్యాధపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి



## శిక్షణ తరగతులకు హాజరుకాకపోతే క్రమశిక్షణ చర్యలు.. జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి, మహా:** జడ్పీటీసీ, ఎంపీటీసీ,స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు హాజరుకాని వారిపై క్రమ శిక్షణ చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు. సోమవారం తుర్కపల్లి మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ఒక్కరికి కూడా మినహాయింపు ఇవ్వబడదన్నారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా విధులకు హాజరు కావాల్సిందే అన్నారు.ప్రతి ఒక్కరు శిక్షణ కార్యక్రమములో పాల్గొనాలని, ఈరోజు శిక్షణ కార్యక్రమంనకు హాజరు కానీ వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ ఎలక్షన్స్ లో నిర్వహణ లో ఎలాంటి తప్పులు చేయకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి అన్నారు. ఏమి అయినా సందేహాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు.

# ఏఐసీసీ చీఫ్ ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి పరామర్శ



**బెంగళూరు:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించారు. ఖర్గే అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రిలో చేరారు. బెంగళూరులోని ప్రఖ్యాత ఎం.ఎస్. రామయ్య ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందిన అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. ఖర్గే శ్వాస సంబంధిత సమస్యలు, జ్వరంతో బాధపడుతున్న కారణంగా, ఆయన గుండె వేగం తగ్గకుండా ఉండేందుకు వైద్యులు పేస్ మేకర్ ఇంప్లాంట్ ప్రక్రియ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెంగళూరుకు చేరుకున్నారు. పరామర్శ అనంతరం, వారి మధ్య రాజకీయ అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తాజా రాజకీయ పరిస్థితులు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సుప్రీంకోర్టులో విచారణకు సంబంధించిన అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది.

# ఎవరెస్టుపై మంచు తుపాను..

## వందల మందికి అత్యంత భయానక రాత్రి!



**ఖట్మాండు:** ఎవరెస్ట్ పర్వతంపై భారీ మంచు తుఫాన్ పర్వతంతో ఒక్కసారిగా అలజడి రేగింది. సుమారు 1,000 మంది పర్వతారోహకులు ఈ తుపానులో చిక్కుకునిపోగా.. వారిని రక్షించే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. టిబెట్ వైపు ఈ పరిణామం చోటు చేసుకోవడంతో చైనా ప్రభుత్వం ఈ సహాయక చరయలను పర్యవేక్షిస్తోంది. మౌంట్ ఎవరెస్ట్‌పై టిబెట్ వైపు అక్టోబర్ 3న తేదీన భారీ మంచు తుఫాన్ ప్రారంభమైంది. ఈ ప్రభావంతో కర్మా వ్యాలీ, కాంగ్షుంగ్ వైపు ట్రెక్కింగ్ చేస్తున్న వాళ్లు క్యాంప్ సైట్ల వద్ద చిక్కుకునిపోయారు. దీంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సాయంతో మంచు తొలగిస్తూ దారులను క్లియర్ చేస్తున్నారు. రెస్క్యూ బృందాలు ఇప్పటిదాకా 350 మందిని కాపాడినట్లు సమాచారం. వాళ్లందరినీ ఆదివారం నాటికే క్యూదాంగ్ పట్టణానికి తరలించారు. మరో 200 మందిని దశలవారీగా కిందకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. హైపోథర్మియా ఉష్ణోగ్రత సాధారణం కంటే తక్కువకి పడిపోవడం) కారణంగా పర్వతారోహకులు తీవ్ర భయాందోళనకు గురైనట్లు స్పష్టమవుతోంది. "ఇది తమ జీవితంలోనే అత్యంత భయంకరమైన రాత్రి" అని పలువురు మీడియాకు రోదిస్తూ చెప్పారు. మంచు తుఫాన్ ధాటికి టెంట్లు కుప్పకూలిపోయాయి. దీంతో పర్వతారోహకులు సురక్షిత ప్రాంతాల వైపు తరలిపోతున్న దృశ్యాలతో ఓ వీడియో రికార్డు బయటకు వచ్చింది. అయితే పర్వతారోహకులు అలా తరలిపోతుండడంపై అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దారి తప్పిపోయే అవకాశం ఉండడం, పైగా హైపోథర్మియాతో పాటు ఆక్సిజన్ కొరత వాళ్ల ప్రాణాలకు ముప్పుగా మారే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

**తుఫాన్ తీవ్రంగానే..**

కర్మా లోయ సముద్ర మట్టానికి 4,200 మీటర్ల ఎత్తులో ఉంది. నేపాల్‌లో భారీ వర్షాలు, మెరుపు వరదలు,కొండ చరియలు విరిగిపడి 47 మంది మరణించారు. ఈ ప్రతికూల వాతావరణ ప్రభావంతో.. శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు ఎవరెస్ట్‌పై మెరుపులు ఉరుములతో కూడిన భారీ వర్షం, ఆపై భారీ మంచు తుపాను సంభవించింది. మరోవైపు.. తుపాను నేపథ్యంలో తింగ్రీ కౌంటీ టూరిజం సంస్థ అన్ని టికెట్ అమ్మకాలు, ప్రవేశాలను శనివారం నుంచే నిలిపివేసింది.

**గతంలోనూ..**

ప్రపంచంలో అత్యంత ఎత్తైన శిఖరం.. మౌంట్ ఎవరెస్ట్. అయితే దీనిని అధిరోహించే క్రమంలో అధికారిక లెక్కల ప్రకారం.. ఇప్పటిదాకా 340 మరణించారు. అలాగే గతంలో ప్రకృతి విపత్తుల కారణంగానూ ఇక్కడ ప్రాణ నష్టం సంభవించింది కూడా. 1996 మే 1011 తేదీల్లో మౌంట్ ఎవరెస్ట్ తుపాను కారణంగా ఎనిమిది మంది మరణించారు. అలాగే.. 2014 ఏప్రిల్ 18వ తేదీన మంచు శిఖరాలు (ice seracs) కూలిపోవడంతో 16 మంది నేపాలీ గైడ్లు మృతి చెందారు. అయితే భద్రతా లోపాలు, పైగా ఈ ఘటనలో భాదిత కుటుంబాలకు తక్కువ పరిహారం చెల్లించడంతో గైడ్లు సమ్మెకు దిగడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. 2015 నేపాల్ భూకంపం కారణంగా.. ఎవరెస్ట్ బేస్‌క్యాంప్‌పై మంచు కుప్పలు కూలి 22 మంది మృతి చెందారు. చరిత్రలో అత్యంత ఘోరమైన ఎవరెస్ట్ విపత్తుగా దీనికి గుర్తింపు లభించింది.

PhonePe

## ఫోన్‌పే, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కలిసి విష్ క్రెడిట్ కార్డు లాంచ్

**మహా, హైదరాబాద్**

ఫోన్‌పే, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కలిసి విష్ క్రెడిట్ కార్డును లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ క్రెడిట్ కార్డు కోసం అప్లై చేయడానికి ఫోన్‌పే యాప్‌లో ఆన్‌లైన్ అప్లికేషన్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది, దీనివల్ల లక్షల మంది వినియోగదారులు సులభంగా, వేగంగా అప్లై చేయగలరు. ఈ భాగస్వామ్యం ద్వారా, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఫోన్‌పే తమ ఉత్పత్తులను, సేవలను మరింత విస్తృతంగా డిజిటల్ అవగాహన ఉన్న కస్టమర్లకు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయి. ఈ భాగస్వామ్యం గురించి ఫోన్‌పే హెడ్ ఆఫ్ పేమెంట్స్ దీప్ అగర్వాల్ ఇలా వ్యాఖ్యానించారు: "ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో ఈ భాగస్వామ్యం మా ఆర్థిక సేవల ఎకోసిస్టమ్‌ను మరింత బలపరిచే దిశగా ఒక కీలకమైన ముందడుగు. వినియోగదారులకు పరిష్కారాలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ భాగస్వామ్యం ద్వారా వారికి విశ్వసనీయమైన క్రెడిట్ ప్రోడక్ట్‌ను అంతరాయాలు లేకుండా ఉపయోగించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాం. ఆకర్షణీయమైన రివార్డులను, UPIలో రూపే వినియోగ సౌలభ్యతను జోడించడం ద్వారా, ఆర్థికంగా మరింత మెరుగైన భారతదేశాన్ని నిర్మించాలనే మా ఉమ్మడి లక్ష్యాన్ని మేము బలోపేతం చేస్తున్నాము."

# కరోనా రోజులే బాగుండే

## కాంగ్రెస్ సర్కార్ పై మల్లారెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. రాష్ట్రంలో రియల్ ఏస్టేట్ రంగం పూర్తిగా కుదేలైందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడిందని అన్నారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి పాలన కంటే.. కరోనా రోజులే బెటర్ అని తీవ్ర విమర్శలు చేశారు. కరోనా రెండేళ్ల పాటు రాష్ట్ర ప్రజలను అతలాకుతలం చేసినా.. రియల్ ఏస్టేట్ రంగంపై ఏమాత్రం ప్రభావం పడలేదని.. కానీ.. ఇప్పుడు పరిస్థితి దారుణంగా తయారైందని అన్నారు. బిడ్డ పెండ్లికి భూమి అమ్ముదామంటే ఎవరూ కొనడం లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పాలనా విధానాలు, ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయని అన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమం కారణంగా రైతులు, యువత గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అయితే.. గత 22 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర పరిస్థితి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న మాదిరిగా మారిందని విమర్శించారు.

# భారత నేవీలోకి కొత్త యుద్ధ నౌక



- విశాఖలో 'ఆండ్రోత్' నౌక జాతికి అంకితం
- భారత నౌకాదళం స్వదేశీకరణలో మరో మెట్టు
- లక్షద్వీప్ ద్వీప సమూహంలోని ఓ ద్వీపం పేరు ఈ నౌకకు

**విశాఖపట్నం,మహా:** భారత నౌకాదళం స్వదేశీకరణ ప్రయత్నాల్లో మరో మైలురాయిని అధిగమించింది. విశాఖ నేవల్ డాక్‌యార్డ్‌లో సోమవారం భారత నౌకాదళానికి చెందిన రెండో యాంటీసబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ నౌక 'ఆండ్రోత్'ను వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధర్కర్ జాతికి అంకితం చేశారు. సముద్రంలో శత్రు జలాంతర్గాముల భద్రతాపరమైన కార్యకలాపాలను అడ్డుకునే లక్ష్యంతో ఈ నూతన నౌకను రూపొందించారు. ఆండ్రోత్ అనే పేరును లక్షద్వీప్ ద్వీప సమూహంలోని ఒక ద్వీపం నుంచి ఎంపిక చేశారు. ఈ నౌకను కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ సంస్థ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించింది. ఇటీవలి కాలంలో భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌకలైన అర్నాలా, నిస్తార్, ఉదయగిరి, నీలగిరి ప్రవేశించగా, తాజాగా ఆండ్రోత్ కూడా చేరడంతో సముద్ర భద్రతలో భారత నౌకాదళం మరింత బలోపేతం అవుతోంది. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధర్కర్ మాట్లాడుతూ, "స్వదేశీకరణ దిశగా ఇది భారత నౌకాదళానికి ఒక కీలక ముందడుగు. దేశీయ నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని ఇది ప్రతిబింబిస్తుంది," అని అన్నారు.

ఉద్యోగావకాశం
పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న
మహా పత్రికకు
(RNI NO : APTEL/2003/09318)
ఏపీ, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్లు
కావలెను
WWW.EPAPER.MAHAADAILY.COM
ఆసక్తి గల వారు సంప్రదించండి
MAHAAPATRIKA@GMAIL.COM,
95501 59679, 90001 41919

మహా పత్రిక
మంగళవారం, హైదరాబాద్ | 07-10-2025



అక్కడ ప్రతీ దీపావళి.. వేరే లెవెల్లో ఉంటుంది. దీపావళి పండుగ వస్తుందంటే చాలు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొండకోనలు కొత్తగా పురివిప్పి నాట్యమాడుతాయి. దండారీలతో దండకారణ్యంలో కొత్త వెలుగులు పంచుతారు అక్కడి గిరిజనులు. గుస్సాడీ నృత్యం సంప్రదాయాలను కాపాడుతారు. ఏళ్ళుగా ఏళ్ళకేళ్ళుగా.. అక్కడి గిరిజన గూడాలు ఒకటే కట్టుగా.. జట్టుగా దండారీ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కోలాహలంగా జరుపుకుంటారు. గుస్సాడీ నాట్యం శివుడి ప్రతిరూపం, యత్మసూరు దేవత స్వరూపంగా.. ప్రకృతి ఆరాధనలో ఓ భాగమని ఆదివాసీ పెద్దలు చెబుతారు. - మహా, ప్రత్యేకం

## అద్భుతం చూడాల్సిందే...

డప్పుల దరువు, చచోయ్ నృత్యం, రేల పాటలు.. ఇవన్నీ కలసి ఒక లయలో సాగుతుంటే, చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఆ నృత్యంలో తేలిపోతారు. సాయంత్రం పడగానే గూడెంలోని ప్రాంగణం ఒక నృత్య వేదికగా మారిపోతుంది. లయబద్ధంగా అడుగులు వేసే యువకుల ఉత్సాహం, ఆనందం, పక్కనే పాడుతున్న గిరిజన మహిళల గళం ఇవన్నీ కలసి ఆ గూడాన్ని ఒక అద్భుత రంగస్థలంగా.. వేదికగా మార్చివేస్తాయి.



# గుస్సాడీ.. వేరే లెవెల్



## గిరిజన గూడాల్లో.. దండారీ సంబురం.. దీపావళి ముందు కొండకోనల్లో.. కోలాహలం

### గుస్సాడీ నాట్యం.. శివుడికి ప్రతిరూపం.. యత్మసూరు దేవత స్వరూపం.. ప్రకృతి ఆరాధనలో ఓ భాగం

దసరా వెళ్ళిపోగానే.. దీపావళికి ఆహ్వానం పలుకుతూ దండారీ ఉత్సవ సన్నాహాలు మొదలవుతాయి. గిరిజన గూడాల నడుమ గోండుల గుస్సాడి నృత్యం, దండారి ఉత్సవం ఓ ఉత్సాహం. ఆ గూడాల్లో సాయంత్రం చీకట్లు కమ్ముకున్నప్పుడు, డప్పుల దరువులు మొదలవుతాయి. తుడుం, డోలు, కుంకుమరేఖలతో మెరిసే యువకులు లయబద్ధంగా నృత్యం మొదలుపెడతారు. రేల పాటలు, చచోయ్ నృత్యాలు ఆ లయకు జోడై, గిరిజన సంస్కృతికి జవదాటిన ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తాయి.

**దండారీకి దండాలో..**

గిరిజన గూడాల్లో ఈ వేడుకలను “దండారి” అని పిలుస్తారు. దీపావళి పండుగకు వారం రోజుల ముందు ఈ దండారి నృత్యోత్సవాలు ఘనంగా మొదలవుతాయి. ఇది కేవలం వినోదం కాదు, ఒక ఆధ్యాత్మిక సంబురం. ఒక సంప్రదాయం. ఒక ఆనవాయితీ. ఒక కట్టుబాటు. గోండులు, కొలాంలు దీన్ని ఒక పూజా విధానంగా భావిస్తారు. ప్రతి గూడెంలో అకాడి పూజల తర్వాత సంప్రదాయ వాయిద్యాలను పూజించి, వాయించడం ప్రారంభిస్తారు. ఆ ధ్వనులు అడవుల గుండెల్లో మారుమ్రోగుతూ ఒక దివ్యమైన అనుభూతిని కలిగిస్తాయి.

**గుస్సాడీ నేషనల్ లెవెల్**

దీపావళి సమయాన గిరిజనుల గూడాల్లో జరిగే గుస్సాడి నృత్యం కు జాతీయస్థాయిలో గౌరవం లభించింది శిక్షకుడు కనకరాజుకు పద్మశ్రీ పురస్కారం లభించింది. ఇది సాధారణ నృత్యం కాదు, ఒక దీక్ష. ఈ నృత్యం కోసం పాల్గొనే వారు ప్రత్యేకమైన వేషధారణ చేస్తారు. తలపై పూలమాలలు, ముఖంపై మిరుమిట్లు గొలిపే రంగులు, చేతుల్లో వాయిద్యాలు అలా గుస్సాడి వేషధారణలో వారు అడుగులు వేస్తే, దాన్ని చూసినవారెవరైనా మంత్రముగ్ధులవుతారు. ఈ వేషధారణ వెనుక గల గిరిజన ఆచారాలు, వారి భక్తి, సంస్కృతి ప్రతి కదలికలో ప్రతిబింబిస్తాయి.

## దండారీ కఠిన నియమాలు

ఆదివాసీ గూడేల్లో దీపావళి పండుగకు వారం ముందు మొదలయ్యే దండారీ ఉత్సవాల్లో గుస్సాడీ ప్రదర్శనలు అమితంగా ఆకర్షిస్తాయి. పురుషులు మాత్రమే గుస్సాడీ వేషధారణ వేస్తారు. గుస్సాడీగా ఉన్న వ్యక్తి నిష్ఠతో దండారీ పూర్తయ్యే వరకూ కఠిన నియమాలు పాటించాలి. తలపై నెమలి టోపీ (మాల్‌బూర), చేతిలో దండం (కర్ర), భుజానికి జింక తోలు, ఒళ్లంతా బూడిద, చేతికి పూసలు, రుద్రాక్షలు, కంకణాలు, గుబురు మీసాలు, గడ్డాలతో దీక్ష కొనసాగిస్తారు. వారం, పది రోజులు (దండారీ పూర్తయ్యే వరకు) స్నానం చేయరు. ఒక్కో నెమలి టోపీలో వెయ్యికి పైగా ఈకలు అమర్చుతారు. దీనిని నిపుణులతో చేయిస్తారు. కొందరు ఆడ వేషంలోనూ ఆకట్టుకుంటారు. నృత్యం చేసేప్పుడు సంప్రదాయ వాయిద్యాలైన తుడుం, పిప్రి, కాలికం, డప్పు, గుమెలా, ధోల్, వెట్టి, కర్ర (దండం)తో వాయిస్తూ.. ఎంతో రమణీయంగా పాడుతుంటారు. కష్ట సుఖాలు, సంతోషాన్ని ఆనందాన్ని నాట్యంలో వ్యక్తపరుస్తారు. సాధారణంగా ఈ నృత్యాన్ని దండారీలోనే ప్రదర్శిస్తుంటారు. కళ సాగేంతవరకు తమను తాము మైమరచి దైవత్వం కలిగి ఉంటారు. ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి బృందంగా ఏర్పడి వెళతారు. గుస్సాడీలకు ఆతిథ్యం ఇచ్చిన గ్రామంలో మెప్పపొందేలా వారి ప్రదర్శనలు ఉంటాయి. దండారీ ఉత్సవాల కోసం కొన్ని నెలల ముందే ఆదివాసీ గూడేలు సన్నద్ధమవుతాయి. ఇది ఆ గూడేలకు ఉండే ఆసక్తి, ఆకర్షణకు నిదర్శనం.

**ఖేల్ స్పెషల్**

దండారి ఉత్సవాల్లో మరో విశేషం “ఖేల్”. ఇది కేవలం నృత్యం కాదు, సామాజిక అంశాలను, సమకాలీన పరిస్థితులను ఆధారంగా చేసుకుని ప్రదర్శించే ఒక గిరిజన నాటకం. గోండులు, కొలాంలు ఈ ఖేల్ ద్వారా తమ సమస్యలను, భావాలను ప్రజల ముందుంచుతారు. ఇది వినోదంతో పాటు సందేశాన్ని అందించే సంప్రదాయ కళారూపం. ఈ వేడుకలకు ముందు గూడెంలోని పెద్దలు యువకులకు శిక్షణనిస్తారు. రాత్రిళ్లు డప్పులు మ్రోగుతుంటే, ఆ లయకు అనుగుణంగా అడుగులు వేస్తూ వారు సాధన చేస్తారు. నాలుగు నెలల పాటు ఈ సాధన కొనసాగుతుంది. దీపావళి రాగానే ఆ సాధన పరాకాష్టకు చేరుకుంటుంది.

దీపావళి రోజున ఆ గూడాల దృశ్యం మరీ అద్భుతంగా ఉంటుంది. నక్షత్రాల కింద, డప్పుల సవ్వడిలో, గుస్సాడి వేషధారణలో నర్తిస్తున్న గోండులను చూసినవారెవరైనా ఆ దృశ్యాన్ని జీవితాంతం మర్చిపోలేరు. అది కేవలం నృత్యం కాదు గిరిజనుల ఆత్మ, వారి ఆనందం, వారి పండుగ. మీరు కూడా ఆ సంబురాన్ని ప్రత్యక్షంగా చూడాలనుకుంటే, ఈ దీపావళి ఒక్కసారి అయినా ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన గూడాలను సందర్శించండి. అక్కడి గాలిలో లయ ఉంటుంది, అక్కడి ధ్వనుల్లో సంస్కృతి ఉంటుంది, అక్కడి ప్రతి అడుగులో ఆనందం ఉంటుంది. గోండుల గుస్సాడి నృత్యం ఒకసారి చూశారంటే, ఆ అనుభూతి ఎంతోకాలం మనసును పట్టుకుని ఉంటుంది.



**పౌరాణిక గాథల్లో గుస్సాడీ**


గుస్సాడీ నృత్యం ఆవిర్భావంపై అనేక పౌరాణిక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. గుస్సాడీ నాట్యం శివుడి ప్రతిరూపం, యత్మసూరు దేవత స్వరూపంగా.. ప్రకృతి ఆరాధనలో ఓ భాగమని ఆదివాసీ పెద్దలు చెబుతారు. తమ పూర్వీకులు అందించిన ఈ నృత్యానికి కాలక్రమేణా ఆదివాసీ ప్రముఖులు మరింత వన్నె తెచ్చారు. వీరిలో ఉట్నూరు ఐటీడీఏ ఏపీవోగా పనిచేసిన ఆదివాసీ ఐఏఎస్ మడవి తుకారాం విశేష కృషి చేశారు. 1940 దశకంలో రాజ్ గోండులపై అధ్యయనం చేసిన హైమన్ డార్ఫ్, ఆ తర్వాత 1978లో ఆదిలాబాద్‌కు వచ్చిన ఆయన శిష్యుడు మైకేల్ యోర్క్ తమ రచనల్లో, డాక్యుమెంటరీల్లో గుస్సాడీ ప్రత్యేకత వివరించారు.





# స్థానిక ఎన్నికలపై యువత దృష్టి

- పోటీ చేసేందుకు పలువురి ఆసక్తి
- పార్టీలలో సీనియర్లకు పెద్దపెట వేస్తారా ..? లేక యువతకు ప్రాధాన్యత కల్పిస్తారా..?
- అవకాశం ఇవ్వని యెడల యువకులు రెబల్ గా పోటీ




**ఆమనగల్లు, మహా:** స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల పై గ్రామ యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రామాల్లో సమస్యలపై ప్రశ్నించే గొంతుకలుగా మారుతున్నారు. బరిలోకి దిగేందుకు యువత ఆసక్తి చూపుతున్నది. పోటీ కోసం యువ నాయకత్వం రంగం సిద్ధం చేసుకుంటున్నది. ఒకవైపు, ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి యువ నాయకులు చొరవ చూపుతున్నారు. మరోవైపు, గ్రామంలోని ముఖ్య నాయకులను కలుస్తూ వారి ఆశీస్సులు పొందేందుకు యత్నిస్తున్నారు.అన్ని రాజకీయ పార్టీల్లోని యువకులు రాజకీయ నాయకులుగా.. ప్రజా ప్రతినిధులుగా మారాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది... యువకులు పరిషత్ ఎన్నికలైన ఎంపీటీసీ, జడ్.పీ.టీ.సీలకే కాకుండా మున్సిపల్ ఎన్నిక బరిలో,పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు యువత పోటీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ సారి జరగబోయే.. పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్, బీజేపీ ప్రధాన రాజకీయ పార్టీల్లో యువతకు ఏ పార్టీ అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది.. అనేది ఆసక్తిగా మారింది.కొంత మంది యువకులు తమకు అవకాశం ఇవ్వని యెడల రెబల్ అభ్యర్థులుగా బరిలో ఉండే అవకాశలు ఉన్నాయి.. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తుండడంతో గ్రామాల్లో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల బరిలో యువత నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ రానుండడంతో గ్రామాలలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తాము నమ్ముకున్న పార్టీల నుండి ఆశించిన విధంగా తమకు గుర్తింపు లభిస్తుందా.. లేదా అన్నది ప్రశ్నర్ధకంగా మారింది. సీనియర్ రాజకీయ నాయకులు ఎక్కువ సంఖ్యలో ఉండటం, అందులో మాజీ ప్రజా ప్రతినిధులు కూడ అధికంగా ఉండటం.. యువకులకు సీనియర్ నేతల నుండి పోటీ ఉండడంతో.. వారి ఆశలకు ప్రతిభందకంగా మారే అవకాశాలు లేక పోలేదు. వివిధ రాజకీయ పార్టీల పెద్దలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీనియర్లకు పెద్దపెట వేస్తారా ..? లేక యువతకు ప్రాధాన్యత కల్పిస్తారా..? అన్నది తేలాలంటే స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై.. పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా వెలువడితే కానీ తెలియని పరిస్థితి నెలకుంది.ఈసారి జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎక్కువ శాతం యువకులు బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే జడ్పిటిసిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

**ఎన్నికలు ఆర్థిక భారమే..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారికి ఈసారి ఎన్నికలు ఆర్థిక భారమేనని చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో ఆశావాహులు ఎక్కువమంది బరిలో నిలిచే అవకాశం ఉండడంతో ఎన్నికల నిర్వహణ ఖర్చు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. గ్రామస్థాయిని బట్టి సర్పంచ్ అభ్యర్థికి పది లక్షల నుంచి 30 లక్షల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి కనిపిస్తున్నాయి.

**యువత ఉత్సాహం..**

రాజకీయాలంటే పెద్దగా ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు కనిపిస్తున్నది. రాజకీయాల్లోకి రావడానికి మక్కువ చూపుతున్నది. అందుకు ఎన్నికలను అవకాశంగా మలుచుకోవాలని ఎంతో మంది యువకులు భావిస్తున్నారు. అటు రాజకీయ హోదాను అనుభవించేందుకు, అదే సమయంలో ఇటు ప్రజా సేవ చేయొచ్చన్న ఆలోచనతో చాలా మంది యువ నేతలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు.స్థానిక సంస్థల రిజర్వేషన్ ఖరారు కావడం.. వెనువెంటనే ఎన్నికల షెడ్డుల్ వెలువడంతో గ్రామాల్లో వాతావరణం ఒక్క సారిగా మారింది. దసరా హడావిడిలో ఉన్నవారంతా స్థానిక ఎన్నికలపై దృష్టి సారించారు. గ్రామాలలో కేంద్రంలో రాజకీయ వేడి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతి నోట ఎన్నికల మాటే వినిపిస్తోంది. ఎంతో నిరీక్షణ తరువాత ఎట్టకేలకు షెడ్యూల్ రిలీజ్ కావడంతో అభ్యర్థులంతా అలెర్ట్ అయ్యారు. ఎత్తులకు పైఎత్తులు వేసే విధంగా ఓటర్ దేవుళ్లను, బడా నాయకుల ఆశీర్వాదాలు ఎలా అందుకోవాలనే సమాలోచనలో ఆశావాహులు నిమగ్నమయ్యారు.ఎన్నికల హడావిడితో గ్రామాలలో గత రెండు మూడు రోజులుగా ప్రత్యేక పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు కొందరిని నిరాశ పర్చగా.. మరి కొందరికి కొత్త ఆశలు రేకెత్తించాయి. దీంతో రాజకీయ పార్టీలు కూడా యువతలో నుంచే గెలుపు గుర్రాలను గుర్తించే పనిలో పడ్డాయి. ఎంపీపీ పదవికి ఉన్న ఎంపీటీసీ స్థానాలపై ఆచితూచి అభ్యర్థులను గుర్తించే విషయంలో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎంపీపీ మండలంలో ప్రధానమైన పదవి కావడంతో అన్ని విధాలుగా అర్హత ఉన్న అభ్యర్థులను ఆయా పార్టీలు అన్వేషిస్తున్నాయి.

# రిజర్వేషన్లతో నిరాశలో ఆశవాహులు

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు మండల జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు రిజర్వేషన్ జనరల్ కావడంతో పోటీదారులు అధిక సంఖ్యలో ఉండనున్నట్లు రాజకీయ పార్టీ నాయకులు చర్చిస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలలో జడ్పీటీసీ పీఠం ఆశావాహులు అధిక సంఖ్యలో ఉండటంతో పార్టీ అభ్యర్థులను ప్రకటించడం పార్టీ నాయకులకు కత్తి మీద సాములాంటిదే. ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ల నుంచి పార్టీ అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు. తాజాగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో దసరా పండుగ ఆశావాహులకు ఖర్చు తడిసి మోపెదయింది. గ్రామాల వారిగా సర్పంచ్ రిజర్వేషన్లు ఆకుతోటపల్లి జనరల్ బిసి,చెన్నంపల్లి మహిళ బీసీ,చింతలపల్లి మహిళ ఎస్సీ,కోనాపూర్ మహిళ ఎస్టి ,కొత్త కుంట తండా జనరల్ బిసి,మంగళపల్లి మహిళ ఎస్టి,మేడిగడ్డ మహిళ బీసీ,పోలేపల్లి మహిళా ఎస్సీ,రాంనుంతల జనరల్ ఎస్టి, సీతారాం నగర్ తండా జనరల్, శెట్టిపల్లి జనరల్ ఎస్సీ,సింగంపల్లి జనరల్ బీసీ,శంకర్ కొండ తండా జనరల్ ఎస్టీ

**స్థానిక సంస్థల్లో స్త్రీల ఆధిపత్యం**

కడ్తాల్ మండలం అత్యధిక స్థానాలు స్త్రీలకే కేటాయింపు సహజంగా భర్త చాటు భార్యల రాజకీయం ఉండగా, ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లలో కడ్తాల్ మండలంలో స్త్రీల ఆధిపత్యం కొనసాగుతుంది. తమకు వచ్చిన రాజకీయ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మహిళలు సిద్ధంగా ఉన్నారు. కడ్తాల్ మండల వ్యాప్తంగా పురుష ఓటర్లు 17489కాగా, మహిళా ఓటర్లు 16621మొత్తం 34112 కాగా, ఓటర్లపరంగా చూస్తే మహిళల కంటే పురుషులే ఆదిత్యం కానీ రిజర్వేషన్లలో మహిళలకే ఆధిక్యం దక్కింది. కడ్తాల్ మండల జిల్లా పరిషత్ సభ్యులుగా బీసీ మహిళ, ఎంపీపీ జనరల్ మహిళతో పాటు 24 గ్రామపంచాయతీలో 11 గ్రామ సర్పంచులు గా మహిళలకే రిజర్వు కాబడింది. పది ఎంపీటీసీ స్థానాలు ఉండగా కడ్తాల్ లో 2,రావిచేడ్, కర్కాల్ పహాడ్ మహిళలకే కేటాయించారు. దీంతో కడ్తాల్ మండల పూర్తి రాజకీయం మహిళల చేతుల్లోకి వెళ్ళనుంది.

**రాజకీయ అనుభవం లేని మహిళలు**

కడ్తాల్ మండలంలో అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ లలో మహిళలకు రాజకీయ అనుభవం చాలా తక్కువ. ఈసారి ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లలో మహిళలు గుర్తింపు తెచ్చుకుంటారా, లేదా ప్రజా ప్రతినిధి భార్య చాటున భర్తలదే పెత్తనం కొనసాగుతుందా అని మండల వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. జెడ్పిటిసి,ఎంపీపీ పాత్రను పోషిస్తు రాజకీయం నడిపే మహిళలు ఇప్పటివరకు కడ్తాల్ లో తేర పైకి రాలేదని, ఇప్పటినుంచైనా మహిళలు రాజకీయ అవకాశాలను ఉపయోగించుకొని తమ సత్తా చాటాలని మెజారిటీ మహిళలు కోరుతున్నారు.



**ఆ గ్రామాలకే ఎంపీపీ పదవి**

కడ్తాల్ మండల ఎంపీపీ మహిళ జనరల్ కు రిజర్వుడు స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఆసక్తికరంగా మారడంతో కడ్తాల్ మండల వివిధ పార్టీల నాయకులు బడా లీడర్ల నాయకుల ఆశలు సన్నగిల్లాయి. జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు (జడ్పీటీసీ ) మహిళ బీసీ, మండల ప్రజా పరిషత్ సభ్యులు (ఎంపీపీ) మహిళ జనరల్ కు రిజర్వు కావడంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న మండల స్థాయి నాయకులు నిలబడ్డారు. మహిళలకు పెద్దపీట వేయడంతో అగ్ర నాయకులు తమ భార్యలను పోటీల్లో గెలిచినందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.కడ్తాల్ మండలంలో 10 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, ఎంపీపీ పదవి మహిళా జనరల్ కు రిజర్వు కావడంతో, జనరల్ మహిళకు కేటాయించిన ఎంపీటీసీ స్థానాలపై అందరి దృష్టి నెలకొంది. కడ్తాల్ లో 2ఎంపీటీసీ లు ఒకటి మహిళా ఎస్సి, మరొకటి మహిళా ఎస్టి, కర్కాల్పహాడ్ మహిళా బీసీ, రావిచేడ్ మహిళా బీసీ, మైసిగండి జనరల్ కేటాయించడంతో ఆ గ్రామ ఎంపీటీసీ అభ్యర్థులకు ఎంపీపీ పదవి దక్కుతుందని, ఈ ఐదు గ్రామాల్లో ఎంపీటీసీలకు పోటీ చేసే అభ్యర్థులు వివిధ పార్టీలో పెరుగుతున్నారని రోజురోజుకు చర్చ విపరీతంగా పెరుగుతుంది స్థానిక సంస్థల రిజర్వేషన్లు కొందరికి మోదం కొందరికి ఖేదం

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు కొందరికి మోదము మరికొందరికి ఖేదంలా మారాయి. ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామంలో541 పురుష ఓటర్లు,584 మహిళా ఓటర్లు కలిపి మొత్తము 1125 ఓటర్లు కలరు. కానీ ఆ గ్రామంలోని ఓటర్ల జాబితాలో కేవలము ముగ్గురు మాత్రమే ఎస్టీ కులానికి చెందినవారు. ఒకే కుటుంబంలో పురుషుడు ఇద్దరు మహిళలు కలరు. వారిని అదృష్ట దేవత తలుపు తట్టినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సర్పంచ్ల రిజర్వేషన్లలో కోనాపూర్ గ్రామానికి మహిళ ఎస్టి రిజర్వు కావడంతో ఆ కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళల్లో ఒకరు సర్పంచ్ అభ్యర్థి ఆ కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళల్లో ఒకరు సర్పంచ్ గా ఎన్నికవ్వడం ఖాయమని ప్రచారం జరుగుతుంది.

**నిరాశపర్చిన రిజర్వేషన్లు ..ఆందోళనలో ఆశావహులు**

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎదురు చూసిన రిజర్వేషన్ల ప్రక్రియ ఎట్టకేలకు ముగిసింది. కానీ పోటీ చేయాలనుకున్న వారు.. ఆశనిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఆశలు తారుమారు అయిన వారు.. నిరాశలో ఉండగా.. కలిసి వచ్చిన వారు పంచాయతీ పోరుకు సన్నద్ధం అవుతున్నారు. ఇక ఎన్నికలు జరగడమే ఆలస్యం.. అవకాశం ఉంటేతాము.. లేదా తమ అనుచరులు... స్థానిక సం'గ్రామం' మొదలైంది. పల్లె పాలనలో పాలుపంచుకునేందుకు ఎదురుచూసిన వారి ఆశలను రిజర్వేషన్లు ఆవిరి చేశాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయాలనుకున్న పలువురు ఆశావహులకు రిజర్వేషన్లు కంగుతినిపించాయి. ఇన్నాళ్లు బరిలో దిగాలని భావించి.. ప్రజాక్షేంత్రం లో కాలికి బలపం కట్టుకొని తిరిగిన వారికి నిరాశే మిగిలింది. కొన్నిచోట్ల పోటీకిఅవకాశం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. రిజర్వేషన్లు అనుకూలంగా ఉంటాయని భావించి, ఎన్నో కలలు కన్నవారికి.. రిజర్వేషన్లు తారుమారు కావడంతో.. వారి కలలు కల్లలుగానే మిగిలాయి. అదృష్టం కలిసి వచ్చిన వారు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు తహతహలాడుతున్నారు. గెలుపు గుర్రాల కోసం రాజకీయ పార్టీల నాయకులు రంగంలోకి దిగారు. అవకాశం ఉంటేతాము.. లేదా తమ అనుచరులను దించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.దురదృష్ట స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహుల ఆశలుతారుమారయ్యాయి. గత పాలకవర్గం కాలం ముగిసి నాటి నుంచి...నిన్నటి వరకు అమనగల్లు ప్రజాపరిషత్ కార్యాలయము ప్రజల మధ్య ఉంటూ.. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందు వరుసలో ఉన్నారు. శక్తికి మించి ఖర్చు చేస్తూ ప్రజలను ఆకర్షించేందుకుతహతహలాడారు. పోరులో సత్తా చాటాలని ఉవ్విళూరిన ప్రజాప్రతినిధుల ముఖ్య అనుచరగణానికి రిజర్వేషన్లు షాక్ ఇచ్చాయి. రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో పోటీ చేయలేని పరిస్థితులకు కారణమేంటోనవిశ్లేషించుకుంటున్న నేతలు. పోటీచేయాలనుకున్న నాయకులు.. తమ పార్టీ అధినేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ.. వారి కోసం తీవ్రప్రయత్నం చేశారు. కానీ రిజర్వేషన్ల కేటాయింపుతో పరిస్థితి అంతా తల్లకిందులుగా మారింది. పోటీచేసే అవకాశం లేకపోవడంతోనిరాశలో ఉన్నారు.అదృష్టం రిజర్వేషన్ల కేటాయింపు కొందరికి కలిసి వచ్చింది.



## హుక్కా సెంటర్‌పై ఎస్ఓటి పోలీసుల దాడులు

**10 మందితో పాటు హుక్కా నిర్వాహకుడు షంషీర్ అరెస్ట్**

**రాజేంద్రనగర్ మహా ;** మైలార్ దేవులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో హుక్కా సెంటర్ పై ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించారు. పది మంది వ్యక్తులతో పాటు హుక్కా సెంటర్ నిర్వాహకుడు షంషేర్ ని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ ఓ టి పోలీసులు తెలిపారు. మైలార్ దేవులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రి పురంలో గత కొన్ని రోజులుగా షేంషార్ అనే వ్యక్తి ఒక గదిని అద్దెకు తీసుకొని హుక్కా సెంటర్ను నిర్వహిస్తున్నాడు. పక్కా సమాచారంతో ఆదివారం అర్ధరాత్రి హుక్కా సెంటర్ పై ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించి, పదిమంది వ్యక్తులతో పాటు నిర్వాహకుడు షంషేర్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పల సెక్షన్ ల కింద కేసులు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

**అధికారులు విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి**

**జిల్లా ఎన్నికల అధికారి సి నారాయణరెడ్డి**



**రంగారెడ్డి జిల్లా మహా:** రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలను నోడల్ అధికారులు, పోలింగ్ అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో, పోలీస్ అధికారులు, ఎంపీడీఓలు, ఎన్నికల నోడల్ అధికారులు, అడిషనల్ కలెక్టర్లతో కలిసి జిల్లాస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు సూచించారు. మండల స్థాయి ఎన్నికల అధికారులు ఒక టీం గా ఏర్పడి సమన్వయంగా పనిచేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సభలు, ర్యాలీలు సమావేశాల కొరకు అనుమతి పొందాల్సి ఉంటుందని సంబంధిత సమాచారాన్ని ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించనట్లైతే నిబంధనలకు లోబడి ఖర్చుల పరిశీలన చేస్తారని అన్నారు. సరైన అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించకూడదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్లయింగ్ సర్వేలెన్స్ టీం, స్టాటిస్టిక్ సర్వేలెన్స్ టీంలు, ఆయా టీంలలో పోలీసు శాఖ సిబ్బంది తప్పని సరిగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్ ఇతర ఎన్నికల సంబంధిత ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టిసారించి ఎన్నిక ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. పోలీసు శాఖ అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ ఎన్నికలను సమర్దవంతంగా నిర్వహించడం జరుగుతుందని డిసిపి సునీతారెడ్డి తెలిపారు. అడిషనల్ డిసిపిలు సమస్యాత్మక గ్రామాలను త్వరలో గుర్తించి తగిన విధంగా బందోబస్తు ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సైబరాబాద్ పోలీస్ శాఖ అడిషనల్ డీసీపీలు, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, అబ్కారి శాఖ సుపరిడెంట్లు కృష్ణప్రియ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, రెవెన్యూ డివిజినల్ అదికారులు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## చెర్రీ వోక్స్ ఫామ్ హౌస్ పై ఎస్ఓటి పోలీసుల దాడులు

**ఇద్దరు గంజాయి తీసుకున్నట్టు నిర్ధారణ.. ఇన్ స్టా యాప్ లో ట్రాప్ హౌస్**

**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారం గ్రామ శివారులోని చెర్రీ వోక్స్ ఫామ్ హౌస్ లో 62 మంది యువతీ, యువకులు పార్టీ చేసుకుంటుండగా పక్కా సమాచారంతో ఆదివారం రాత్రి ఫామ్ హౌస్ పై రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో నగరానికి చెందిన వివిధ ప్రాంతాల చెందిన 65 మంది యువతి యువకులు పట్టుబడ్డారు. ఇంస్టాగ్రామ్ సమాచారంతో 59 మంది యువతీ యువకులు జట్టుగా మారి ఈ పార్టీలో పాల్గొన్నారు. వీరిలో 22 మైనర్లు ఉన్నారు. ఇందులో 7గురి పై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇషాన్ అనే యువకుడు పార్టీని నిర్వహించారని గుర్తించారు. వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా అందులో ఇద్దరు మైనర్లు గంజాయి తీసుకున్నట్టు నిర్ధారించారు. 7గురు నిర్వాహకులు 6 విదేశీ మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకొని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పచెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అధిక డబ్బు ఈజీ మనీకి అలవాటుపడ్డ ఫామ్ హౌస్ ఓనర్ ఈ వ్యవహారం అంతా ఆన్లైన్ ప్లాట్ఫామ్ ద్వారా "ట్రాప్ హౌస్" 9ఎంఎం ఖాతా నిర్వహిస్తూ.. యువతను ఆకర్షించి ఈ పార్టీకి తెర తీశారు. ఇన్స్టా లో ఈవెంట్ పేరిట ఫేక్ ఐడిని క్రియేట్ చేసి ఎంట్రీ ఫీజు ఒక్కొక్కరికి 1600, జంటగా వస్తే రూ 2800 మద్యంతో పాటు గంజాయి డ్రగ్స్ అని యువతకు ఎరవేశాడు. పట్టుపడ్డ 65మంది యువతి యువకులు పోలీసుల అదుపులో ఉన్నారు. పోలీసులు మైనర్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పార్టీ నిర్వహించిన 7 గురిపై పోలీసులు కేసు నమోదు చేసి ఫార్మ్ హౌస్ నిర్వాహకులు గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మైనర్ యువతి యువకులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తేలాల్సి ఉంది. నగర శివారు మొయినాబాద్ మండలంలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాల్లో అనుమతులు లేకుండా అనేక అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్న స్థానిక పోలీసులు దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.






## ట్విట్టర్ కు స్పందించిన కేటీఆర్

**పేద విద్యార్థికి అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ**

**రూ 1.50 ఆర్థిక సాయం అందజేత**

**హన్మకొండ మహా;** ఏంబీబీఎస్ లో ఫ్రీ సీట్ సాధించి, ఆర్థిక కష్టాలతో ట్యూషన్ ఫీజు కూడా చెల్లించ లేకపోయిన దళిత విద్యార్థి గణేష్ కు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రూ.1,50,000 ఆర్థిక సాయం అందజేశారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అమ్మమ్మ దగ్గర పెరిగిన గణేష్ ట్యూషన్ ఫీజు చెల్లించకపోతే సీట్ కోల్పోయే ప్రమాదం ఉందని, ఆర్థిక సాయం చేయాలని ట్విట్టర్ లో కేటీఆర్ను ట్యాగ్ చేసి కోరిన గణేష్ స్థానిక బీఆర్ఎస్ నేత వినయ్ భాస్కర్ ద్వారా అబ్బాయి వివరాలు తెలుసుకొని సోమవారం హనుమకొండ బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్ చేతుల మీదుగా గణేష్ కు 1.50 నగదును అందజేశారు. అంతేకాకుండా గణేష్ పై చదువులకు కావలసిన ఆర్థిక ఖర్చులను కూడా తానే భరిస్తానని కేటీఆర్ అతనికి ధైర్యానిచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఇదే విషయంలో గణేష్ కు అభినందనలు తెలిపిన అధికార పార్టీ ఓ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం చేసే విషయంలో స్పందించకపోవడం గమనార్హం.



## మిస్టర్ ఇండియా టైటిల్ విన్నర్ కి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సత్కారం

**రాజేంద్రనగర్, మహా ;** లక్ష్యాన్ని గురి పెట్టుకుని పట్టుదలతో సాధించాలి, నేటి యువత అర్నె రాకేష్ ను ప్రేరణగా తీసుకోవాలన్నారు. సోమవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో మిస్టర్ ఇండియా టైటిల్ విన్నర్ 2025 అర్నె రాకేష్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామీణ నేపథ్యం నుంచి జాతీయ స్థాయికి ప్రేరణాత్మక ప్రయాణాన్ని కొనియాడారు. మారుమూల గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన ఆర్నె రాకేష్ గోవాలో జరిగిన మిస్టర్ ఇండియా 2025 టైటిల్ని గెలుచుకొని తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమయ్యారన్నారు. ఇంతటితో మీ ప్రయాణం ఆగకుండా ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని కోరారు. రక్షా గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను సమాజానికి అందిస్తున్న ఆర్నె రాకేష్ ను అభినందించారు. కార్యక్రమంలో సోమ శ్రీనివాస్ గుప్తా, ప్రేమ్ గౌడ్, ఆర్నె శేఖర్, ధనంజయ్, కిషోర్, కె ఎస్ రెడ్డి, దుర్గాప్రసాద్, దినేష్, జగన్, నాగరాజు, మల్లేష్, యాదగిరి, రాయుడు తదితరులు పాల్గొన్నారు

## త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చే వరకు ఉద్యమిస్తాం..

**హెచ్ఎండిఏ కార్యాలయానికి తరలిన భూ నిర్వాసితులు**



**ఆమనగల్లు, మహా:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న, సన్న కారు రైతుల భూములను రీజినల్ రింగ్ రోడ్డు పేరుతో బలవంతంగా లాక్కునే ప్రయత్నాలను విరమించుకోవాలని సిపియం నాయకులు కానుగుల వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం త్రిబుల్ ఆర్ భాదితులు హెచ్ఎండిఏ కార్యాలయం ముందు ధర్నాకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భూ నిర్వసితులు మాట్లాడుతూ కార్పొరేట్ పెట్టుబడుదారులకు లాభం చేకూర్చే విధంగా పేదల భూములు గుంజుకోవడం ఏమిటని ప్రశ్నించారు.చిన్న సన్న కారు రైతుల బ్రతుకు రోడ్డు పాలవుతుందని ఈ రోడ్డు నిర్మాణానికి ఎటువంటి పద్ధతి లేదు శాస్త్రీయంగా నిర్మాణం లేదు అక్కడ నిర్వాసితులను గూర్చి ప్రభుత్వం ఆలోచించాలి వారి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవాలి కానీ ఎలాంటి పద్ధతి పాటించకుండా ఈ రోడ్డు నిర్మాణం చేయడం అన్యాయమని,తాత ముత్తాతల నుండి వచ్చిన వారసత్వ సంపదను నేడు ప్రభుత్వం ఆక్రమిస్తే ఊరికినేది లేదని ఎలాంటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు.ట్రిపుల్ అలైన్మెంట్ మార్చే వరకు వివిధ రూపాల్లో తమ నిరసన కొనసాగిస్తామని తెలిపారు. నిరుపేద రైతులను ఇబ్బంది పెట్టేలా ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ఏర్పాటు చేశారని ఆరోపించారు. అలైన్మెంట్ ని వెంటనే రద్దు చేయాలని లేదంటే భారీ ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పరమేష్, వెంకట స్వామి,లక్ష్మయ్య,శ్రీను,సంజీవ, శ్రీకాంత్,ఆరోగ్య,అంజి రామస్వామి వెంకట్, జగత్, రమేష్, వెంకటయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

## పేదవాడి నడ్డి విరుస్తున్న కాంగ్రెస్ సర్కార్

- టికెట్ ధర పెంపు అసమర్థత పాలనకు నిదర్శనం
- పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలి
- భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్




**రంగారెడ్డి జిల్లా మహా:** పెంచిన బస్సు చార్జీలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఆర్టిసి డిపో ముందు, పెంచిన బస్సు ఛార్జిలను నిరసిస్తూ, మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అమలు కాని హామీలు ఇచ్చి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన ఆరోపించారు. సోమవారం ఇబ్రహీంపట్నం బస్సు డిపో ఎదుట, పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తునామని గొప్పగా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఉచిత బస్సు పథకం నష్టాన్ని పూడ్చుకునేందుకు ప్రజలపై మళ్ళీ బస్సు చార్జీలు పెంచాలని యోచించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. ఆర్టీసీ కార్మికులు పైసా పైసా ఒక దగ్గర వేసి కూడ పెట్టుకున్న, 1000 కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం గుల్ల చేసిందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఆరోపించారు. పండుగల సందర్భంగా ప్రత్యేక బస్సుల పేరిట ఇప్పటికే టికెట్ చార్జీలు 50% అదనపు ఛార్జీలు వసూలు చేసి, ప్రయాణికుల జేబులకు తూట్లు వేయాలని టీజీఎస్ ఆర్టిసి చూడడం దుర్మార్గమని అన్నారు. వెంటనే బస్సు చార్జీలు పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని, ఆయన ఇబ్రహీం పట్నం డిపో మేనేజర్ కు, టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చి రెడ్డి, నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు రాంరెడ్డి, ధనంజయ్ గౌడ్, రాఘవేందర్, అనిల్ కుమార్, శివ కుమార్, గోవర్ధన్, శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ మహా;** సమాచార హక్కు వారోత్సవాలను జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 5 వ తేదీ నుండి మొదలైన సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించి సమాచార హక్కుచట్టం అమలుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి నిరోధానికి సహాయపడే ఈ చట్టం మీద అవగాహనను పెంచడానికి, ప్రజలకు చట్టం ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఈ వారోత్సవాలు ఎంతగానో దోహద పడతాయని సూచించారు.



# డివిజన్లలో పర్యటించిన నగర మేయర్

## పారిశుద్ధ్యం పై అసంతృప్తి, సిబ్బంది పై మేయర్ ఆగ్రహం


**వరంగల్ మహా;** బల్దియా పరిధిలోని నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్ లో మేయర్ గుండు సుధారాణి అధికారులతో కలిసి పర్యటించారు. రామన్నపేట తో పాటు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, ఐమాక్స్ లైట్లు, వీధి దీపాలు తదితర ఏర్పాట్ల పై క్షేత్ర స్థాయిలో పర్యటించి వాటిని ఏర్పాటు చేయడం కోసం అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం 24,28,29 వ డివిజన్ల పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరా జరగడం లేదని అదేవిధంగా డివిజన్ లోని పలు కాలనీలలో పారిశుద్ధ్యం, (సానిటేషన్) సరిగ్గా నిర్వహించడం లేదని స్థానిక ప్రజలు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాల పై మేయర్ గుండు సుధారాణి మట్టేవాడ వాటర్ ట్యాంక్ ను సందర్శించి పైప్లైన్ వాల్వ్ ను పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. దీంతో పాటు వార్త ఆఫీస్ గల్లీ ఎదురుగా ఉన్న గల్లీ ప్రాంతం, గోపాల స్వామి ఆలయ ప్రాంతాల్లో ఆకస్మికం గా సానిటేషన్ తనిఖీలు చేపట్టగా రోడ్లపై చెత్త కుప్పల తో పాటు డ్రైనేజీ కాలువలో పేరుకుపోయి వ్యర్థాలు నిండిపోయి ఉన్నాయి. ఇది గమనించిన మేయర్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ తోపాటు జవాన్లు, సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ల పరిధిలో ఉన్న ప్రతి కాలనీలో సానిటేషన్ పక్కాగా జరగాలని ఎప్పటికప్పుడు డ్రైన్ లను శుభ్రం చేయాలని లేనిపక్షంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామ తేజస్వి శిరీష్, డి ఈ రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీను, ఏ ఈ హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రతిష్ట చర్యలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ హన్మకొండ మహా;** స్థానిక సంస్థల ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సోమవారం హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, రిజ్వాన్ బాషా షేక్, డిసిపిలు, ఏసీపిలు, జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్ పోస్టుల ఏర్పాటు, బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై పోలీస్ కమిషనర్, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీసీపీలు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈవోలు, ఆర్డీవోలు, ఏసీపిలతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు. గత ఎన్నికల నిర్వహణలో అనుసరించిన విధానం, నమోదైన కేసులపై పరిశీలన చేయాలని అధికారులకు, ఏసీపిలకు కమిషనర్ సూచించారు. రూట్ లు, జోన్ల వారిగా మ్యాపులను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టులను, ఎస్ఎస్టీ బృందాలను ఏర్పాటు చేసి డబ్బు, మద్యం తరలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చర్చించిన అంశాలలో పోలీస్ శాఖ తరపున చేయాల్సిన అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రూట్ మ్యాపులను ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న రెండు రెవెన్యూ డివిజన్ల వారిగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్ పోస్ట్, ఎస్ఎస్ టి బృందాలు తనిఖీలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు నియమించు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల, రూట్ ల ఏర్పాటు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో సజావుగా ఎన్నికల నిర్వహణపై సమీక్ష చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అంత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ లు రవి, రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారులు కల్పన, లక్ష్మీ రమాకాంత్, సస్వరూప, ఆర్డిఓ ఉమారాణి, ఇతర అధికారులతో పాటు ఏసీపీలు పాల్గొన్నారు.



# డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన తోట బాబన్న

**వరంగల్ మహా;** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీగా శివధర్ రెడ్డి నూతనంగా నియమితులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరంగల్ హెడ్ కానిస్టేబుల్ తోట బాబన్న సోమవారం హైదరాబాదు లోని డిజిపి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయ అభినందనలు తెలిపిన అనంతరం వరంగల్ తూర్పు ప్రజల ఆరాధ్య శ్రీ ధన మైసమ్మ అమ్మవారి ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు.



# కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పనులు త్వరగా పూర్తి చేయండి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , డి ఎఫ్ ఓ అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి పాల్గొని కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ లో గ్రీన్ కవరింగ్, ఆర్ ఓ బి పనులు, కూడా లే అవుట్ , డ్రానేజీ,ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ తదితర పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ మాస్టర్ ప్లాన్ ఆమోదించి అత్యాధునిక సదుపాయాలతో పార్కును అభివృద్ధి చేయుటకు ప్రణాళిక బద్దంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు , కాంట్రాక్టర్లను ఆదేశించడం జరిగిందని అన్నారు. అలాగే రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,మౌలిక సదుపాయాల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, హౌసింగ్ లేఅవుట్, స్కూల్ బిల్డింగ్స్, గ్రామపంచాయతీ, వెటర్నరీ ఆసుపత్రి, పబ్లిక్ హెల్త్ సెంటర్,వాటర్ సప్లై,పవర్ సప్లయ్, పనులు వేగవంతంగా చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో 12 వేల ప్లాంటేషన్ 15 రోజుల్లో పూర్తి చేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు.

# ఓటేసిన ప్రజలకు బాకీ ఉన్నమాట వాస్తవమే

## దశలవారీగా హామీలను నెరవేరుస్తున్నాం

### బిఆర్ఎస్ కా డోఖా కార్డ్ విడుదల చేసిన డీసీసీ అధ్యక్షులు నాయిని, ఎమ్మెల్యేలు, ఎంపీ



**హన్మకొండ మహా;** గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పై విశ్వాసంతో మమ్మల్ని గెలిపించి,అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన ప్రజలకు మేము ఎప్పుడు రుణపడి ఉంటామని డిసిసి అధ్యక్షులు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు కడియం కావ్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కా ధోఖ కార్డును సమావేశంలో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదేళ్ల పరిపాలనలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థిక భారాన్ని మోపిన బిఆర్ఎస్ నేతలు బాకీ కార్డ్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల గత బి అర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను విస్మరించిన హామీలపై బిఆర్ఎస్ కా డోఖా కార్డ్ పేరుతో కార్డులను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ వెంకట్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు బంక సరళ, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి వనరుల వృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత

## జాతీయ జల మిషన్ డైరెక్టర్ అర్చన వర్మ

**మంచిర్యాల, మహా :** నీటి వనరుల వృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యతని జాతీయ జల మిషన్ డైరెక్టర్ అర్చన వర్మ వెల్లడించారు. సోమవారం జాతీయస్థాయి 51వ వెబినార్ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం లోని రాజౌరి జిల్లా కలెక్టర్ అభిషేక్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లతో జలసంచాయి జన భగీదారి కార్యక్రమంలో నీటి వనరుల ఆవశ్యకత, పరిరక్షణ బాధ్యతలపై చేపట్టిన చర్యల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జల మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ జల సంచాయి జన భగీదారి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా వివిధ జిల్లాలలో విజయవంతంగా అమలు చేసిన నీటి సంరక్షణ కార్యక్రమాల ప్రదర్శన, ఇతర అంశాలతో జాతీయ జల శక్తి శాఖ ఆధ్వర్యంలో వెబినార్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను 2 కోట్ల రూపాయల అవార్డుకు అర్హులయ్యారని చెప్పారు. అనంతరం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని 18 మండలాలలో 16 గ్రామీణ, 2 పట్టణ ప్రాంతాల మండలాలు ఉన్నాయని, 82 శాతం గోండ్వానా శిలలు, 18 శాతం ఆర్కియన్ శిలలతో ఏర్పడి ఉందని స్పష్టం చేశారు. జిల్లాలో సింగరేణి కాలరీస్, ఓరియంట్ సిమెంట్, ఇసుక మైనింగ్ రిత్యా ఎక్కువ నీరు అవసరం ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా వర్షాధార పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ద్వారా నీటి సం క్షణ జరుగుతుందని వివరించారు. గత సంవత్రం జిల్లాలో 43 వేల 545 ఇంకుడు గుంతలు, నిర్మించగా జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా 5 వేల 372 సామాజిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తద్వారా భూగర్భ జల పరిమితి పెరిగిందని తెలిపారు. అటవీ పరిసర ప్రాంతాలలో బౌండరీ ట్రెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా అటవీ జంతువుల నుంచి రక్షణే కాకుండా వర్షాకాలంలో నీటి సంరక్షణ కలుగుతుందని చెప్పారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో చెక్ డ్యాములు నిర్మించడం, చెట్లు నాటడం ద్వారా భూగర్భ నీటి స్థాయిని వృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి నాటి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. గత 3 సంవత్సరాలలో 45 లక్షల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వరి, పత్తి పంట సాగు విస్తీర్ణం, దిగుబడి పెరిగిందని, భూగర్భ జల స్థాయితో పాటు నీటి నాణ్యత పెరిగిందన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళ గ్రూపుల ద్వారా సమావేశాలు నిర్వహించి భూగర్భ జల స్థాయి పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఆ చేతి పచ్చ సంతకం ఆగిపోయింది..!



**మందమర్రి, మంచిర్యాల, మహా :** ఆ చేతి పచ్చ సంతకం ఆగిపోయింది..! ఇక మనకు గెజిటెడ్ సంతకాలు ఎవరు పెడతారు..? ఎవరి దగ్గరికి పోయినా చీదరింపులు, బెదిరింపులు, గంటల తరబడి కార్యాలయం ముందర నిలబడ్డ కనికరం లేని ప్రభుత్వాధికారులే తప్ప, అక్కున చేర్చుకొని నవ్వుతూ బాధ్యతగా సంతకం పెట్టే నాధుడే లేక పాయె అంటూ ఎటు చూసినా బాధతో నిట్టూరుస్తున్న వారే తప్ప మరొకరు లేరు అక్కడ. దాదాపు 32 సంవత్సరాల పాటు ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖలో ఇంజనీర్ గా విధులు నిర్వహించిన జాగేటి పోషం ఊరు మందమర్రి వాస్తవ్యులు గత మాసం 30 న ఆ శాఖలో పదవి విరమణ పొందాడు. ఆదివారం తన కుటుంబ సభ్యులు మందమర్రి సాయి మిత్ర గార్డెన్ లో పదవీ విరమణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి నోట పోషన్న పదవీ విరమణ పొందాడు కదా మరి మనకు పచ్చ ఇంకు సంతకాలు ఎవరు పెడతారు అంటూ ఒకటే చర్చ అక్కడ కనబడింది. మందమర్రి మండలానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థుల పై చదువులకు వెళ్లాలంటే గెజిటెడ్ పచ్చ ఇంకు సంతకం తప్పనిసరి అనే విషయం తెలిసిందే. పశువుల డాక్టర్ ఊరు మందమర్రి, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, తాసిల్దార్, ఎంపీడీవో తదితర పచ్చ పెన్ను అధికారులకు దగ్గరికి పోయి వారు వచ్చేదాకా ఉండి పలు జిరాక్స్ ధ్రువపత్రాలపై సంతకాల కొరకు ప్రాధేయపడితే సాకులు చెప్పే అధికారుల సంఖ్యే ఎక్కువ అనే చెప్పవచ్చు. ఈ క్రమంలో అన్న గెజిటెడ్ సంతకం ఎవరు పెడుతారే అని అడిగితే వేలాదిమంది ఊరు మందమర్రి ఇంజనీర్ పోషన్న దగ్గరికి వెళ్ళు అనే సలహాలే ఇవ్వడం ఇక్కడ కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. ఒకవేళ తాను విధులకు వెళితే మందమర్రి మార్కెట్ లో చాయ్ కొట్టు వెంకన్న దగ్గరికి వెళ్లి తనకు పత్రాలు ఇవ్వండి తాను సంతకాలు పెట్టి ఇస్తాడు అనే మాట ఇక్కడ పరిపాటే. ఇలా మందమర్రి, బెల్లంపల్లి, మంచిర్యాల తదితర మండలాల ప్రజలు వారి ధృవపత్రాలను తీసుకువచ్చి తనతో పచ్చ పెన్ను సంతకాలు పెట్టించుకున్న వారి సంఖ్య దాదాపు 50 వేల వరకు ఉంటుంది అని తెలుస్తోంది. అన్న సంతకం అంటే ఎందుకు అనే ప్రశ్న అడగకుండానే చిరు నవ్వుతో సంతకం పెట్టే సామాన్య సగటు మనసులు గల అధికారులు ఇక మందమర్రికి ఎవరు వస్తారో... వేచి చూడాల్సిందే. సంతకాలు పెడుతూ కుశల ప్రశ్నలు అడుగుతూ పిల్లలు అయితే బాగా చదువుకోవాలని ప్రోత్సహించే స్వభావం అతనిది.

# మౌలిక సదుపాయాల పెట్టుబడిపై సమీక్ష



పాల్గొన్న నగర మేయర్, కమీషనర్

**వరంగల్ మహా;** క్లైమేట్ ప్రాజెక్ట్స్ ప్రిపరేషన్ ఫెసిలిటీ (సిపిపిఎఫ్)లో భాగంగా సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తడి వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కీలక అంశాలు, ప్రాజెక్ట్ గవర్నెన్స్ ప్లాన్ కార్పొరేషన్ సహకారం, 2036 వరకు నగరాలకు 840 బిలియన్ డాలర్ల మౌలిక సదుపాయాల పెట్టుబడి తదితర అంశాలపై సమీక్ష సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, మహేందర్, డి ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి మంత్రిని కలిసిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సోమవారం హైదరాబాద్ లో ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిసారు, మంత్రి కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలపై మంత్రి దిశానిర్దేశం చేసారు. నియోజక వర్గంలో పార్టీ స్థితిగతులు, చేరికలు , పార్టీ బలోపేతం తదితర విషయాలపై చర్చిచారు. ఈ కార్యక్రమంలో ముథోల్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి , టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ, నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు తదితరులున్నారు.

# నేడు కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశం

**ఆదిలాబాద్ మహా :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నేడు మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తల సన్నాహక సమావేం నిర్వహించనున్నట్టు అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సాత్నాల మండల నాయకులతో,మధ్యాహ్నం 12 గంటలకు ఆదిలాబాద్ రూరల్ మండల నాయకులతో,మధ్యాహ్నం ఒంటి గంటకు మావల మండల నాయకులతో సమావేశం ఉంటుందన్నారు. ఆయా మండలాల నాయకులు తగు సమయానికి తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.

# కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



**హన్మకొండ మహా;** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రాంపూర్ లోని వీఎమ్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, మడికొండ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాలను హన్మకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపునకు ఈ రెండు విద్యాసంస్థల్లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం..సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఈవీఎం లను భద్రపరిచే గోదాం భవన నిర్మాణ తుది దశ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తుది దశకు చేరుకున్న పనులను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్,హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలి : ఎస్పీ



**ఆదిలాబాద్ మహా :** రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పోలీస్ సిబ్బంది పూర్తి సంసిద్ధతతో ఉండాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ముందస్తు చర్యలో భాగంగా సోమవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరం లో ఉట్నూర్ అడిషనల్ ఎస్పీ కాజల్ సింగ్ తో కలిసి డీఎస్పీలు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల సర్కిల్ అధికారులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిష్పక్షపాతంగా ప్రజలకు నిజాయితీతో విధులు నిర్వర్తించి ఎన్నికలను సమిష్టి కృషితో పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడానికి మందస్తు చర్యల్లో భాగంగా పలువురు నేరస్తులను, సమస్యలను సృష్టించే వ్యక్తులను, రౌడీలను, సస్పెక్టను బైండోవర్ చేస్తూ ఉండాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల నుండి, అక్రమంగా మద్యం, డబ్బు, ఎన్నికలను ప్రభావితం చేసేలా ఉండేటువంటి బహుమతులను రాకుండా చెక్ పోస్టను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల నియమావళిని పోటీ చేసే ప్రతి ఒక్కరు పాటించాలని నిబంధనలు, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలలో ఫ్లయింగ్ స్పాట్స్, ఎస్ ఎస్ టి టీమ్స్, ఎఫ్ ఎస్ టి టీమ్స్ ఏర్పాటు చేసి నిబంధనలు అతిక్రమించకుండా పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. సమసాత్మక ప్రాంతాలను, సమసాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజలకు ముందుగానే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఎక్కువ బందోబస్తు సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ వ్యక్తుల వద్ద ఉన్న గన్ లైసెన్సుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిపై తగు చర్యలను చేపట్టాలన్నారు. సోషల్ మీడియా లో దుష్ప్రచారం జరగకుండా, వదంతులను వ్యాప్తి చేయకుండా ప్రత్యేకమైన బృందం ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చిలు, రూట్ మార్చ్ లు నిర్వహించి ప్రజలలో పోలీస్ ల పట్ల విశ్వాసం నమ్మకం పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమావేశాలు, సభలు ఏర్పాటు చేయాలన్న ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్న నిబంధనను పాటించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల ను సెక్టార్ల వారీగా విభజించి రూట్ బందోబస్తును సక్రమంగా నిర్వర్తించేలా సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్వోలు, డి సి ఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, ఐటి కోర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి విక్రయాలలో రైతులు కపాస్ కిసాన్ యాప్ వినియోగించాలి

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల. జిల్లా రైతులు పత్తి విక్రయాలకు కపాస్ కిసాన్ యాప్ వినియోగించుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య సూచించారు. సోమవారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా మార్కెటింగ్ అధికారులు షహబుద్దీన్, అశ్వక్ అహ్మద్ లతో కలిసి మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యదర్శులకు కపాస్ కిసాన్ యాప్ వినియోగం, రైతుల వివరాల నమోదు, పత్తి విక్రయం అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2025 26 సంవత్సరంలో కనీస మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ 12 శాతం కంటే తక్కువగా ఉండాలని, నాణ్యతలేని / రంగు మారిన / వర్షానికి తడిసిన పత్తిని కొనుగోలు చేయడం జరగదని, రైతులు విక్రయించేందుకు విడి పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచనలు చేశారు. ఆధార్ ప్రామాణికరణ జరిగిన తరువాతనే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు తమ ఆధార్ కార్డులో వేలిముద్ర, కంటి స్కాన్, మొబైల్ నెంబర్ అనుసంధానం నవీకరణ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని వెల్లడించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



**హన్మకొండ మహా;** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పైడిపల్లి గ్రామానికి చెందిన దోమ రాణి దేవయ్య కుమార్తె మనస్విత ఐజాక్ ఇమ్మానియేలు రాజ్ కుమార్ ల వివాహ మహోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం భీమారం శుభం గార్డెన్ లో బౌద్ధ మతంలో జరుగుతున్న మున్సిపల్ కార్పొరేషన్ డీఈ సిరిమిల్ల సారంగం కుమారుడు శరత్ చంద్ర కల్పన ల వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.






## బస్సులకు డిజిటల్ పాస్‌లు.. యాప్‌లో బుకింగ్

**హైదరాబాద్:** తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డీ) విభాగం నిర్వహిస్తున్న 'మీటికెట్' యాప్ ద్వారా త్వరలో టీజీఆర్‌టీసీ ఇంటర్‌సిటీ బస్సు సేవలు & క్యూ ఆర్ ఆధారిత డిజిటల్ బస్ పాస్‌లు అందుబాటులోకి రానున్నాయి. స్టేట్ స్మార్ట్ మొబిలిటీ ప్రణాళికలో భాగంగా చేపట్టిన ఈ విస్తరణతో ప్రయాణికులకు మరింత సౌకర్యం లభించనుంది. ఇక నుంచి బస్సు టికెట్లు, నెలవారీ పాస్‌లు మొబైల్‌లోనే పొందవచ్చు. 2025 జనవరి 9న ప్రారంభమైన మీటికెట్ యాప్ ఇప్పటికే మంచి ఆదరణ పొందుతోంది. ఇప్పటి వరకు 1.35 లక్షల డౌన్‌లోడ్లు, 2.6 లక్షల టికెట్ బుకింగ్స్, రూ.2 కోట్లకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. యాప్ రేటింగ్ 3.5కు పైగా ఉండగా, ప్రస్తుతం 221 ప్రదేశాల్లో సేవలు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ మెట్రో, 123 పార్కులు, 16 దేవాలయాలు, ఆరు మ్యూజియాలు, ఖుత్బ్ షాహీ సమాధులు వంటి ప్రదేశాలు ఈ సేవల్లో ఉన్నాయి. టీజీఆర్‌టీసీ సేవలు చేర్చడంతో ఇకపై సాధారణ, మెట్రో డీలక్స్, మెట్రో ఎక్స్‌ప్రెస్, గ్రీన్ మెట్రో లగ్జరీ (ఏసీ), పుష్పక్ ఏసీ బస్సులకు కూడా డిజిటల్‌గా టికెట్లు, పాస్‌లు పొందవచ్చు. ఇది విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు వంటి ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. మొబైల్ యాప్ ద్వారా చెల్లింపు చేసుకోవచ్చు. దీంతో క్యూలలో నిలబడాల్సిన అవసరం ఉండదు.

ప్రస్తుతం మీటికెట్ పరిధిలో 98 అటవీ ప్రదేశాలు, 52 పర్యాటక బోటింగ్ సెంటర్లు, 16 దేవాదాయ శాఖ దేవాలయాలు, 9 వారసత్వ ప్రదేశాలు ఉన్నాయి. తాజాగా తెలంగాణ రాష్ట్ర పురావస్తు మ్యూజియం, గాంధీ సెంటెనరీ మ్యూజియం వంటి ప్రదేశాలను కూడా ఈ యాప్‌లో చేర్చారు. పర్యాటకులు, స్థానికులకు ఇది సులభతరం అవుతుందని అధికారులు తెలిపారు. టీజీఆర్‌టీసీ సేవల అధికారిక ప్రారంభ తేదీ త్వరలో ప్రకటించనున్నట్లు ఈఎస్‌డీ విభాగం వెల్లడించింది. ఇది రాష్ట్రంలో పౌర సౌకర్యాలను పెంచుతూ, డిజిటల్ గవర్నెన్స్ వైపు తెలంగాణ మరో ముందడుగు అని అధికారులు పేర్కొన్నారు.

## టిమ్ కుక్ తరువాత యాపిల్ సీఈఓ ఎవరు?



టిమ్ కుక్ కు వచ్చే ఏడాదికి 65 ఏళ్లు నిండుతాయి. 2011లో యాపిల్ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన ఈయన కంపెనీ నుంచి నిష్క్రమించిన తరువాత.. అతని స్థానంలో ఎవరు రావచ్చనే దానిపై ఇప్పటికే చర్చ మొదలైపోయింది. టెక్ ప్రపంచంలో ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్న పెద్ద ప్రశ్న ఇదే!. గత కొన్ని సంవత్సరాలుగా.. యాపిల్ కంపెనీ నుంచి ఎంతోమంది ఉన్నత స్థాయి ఉద్యోగులు వైదొలిగారు. ఈ జాబితాలో డిజైన్ చీఫ్ జోనీ ఐవ్, రిటైల్ హెడ్ ఏంజెలా అహ్రెండ్ట్స్ , సీఎఫ్ఓ లూకా మాస్త్రీ, సీఓఓ జెఫ్ విలియమ్స్ ఉన్నారు. వీరు కంపెనీ నుంచి వైదొలిగినప్పుడు ఇంత పెద్ద చర్చ జరగలేదు. కానీ టిమ్ కుక్ నిష్క్రమణ తప్పకుండా చర్చనీయాంశమే. ఎందుకంటే.. ఆయన స్థానాన్ని పొందే వ్యక్తి యాపిక్ సంస్థలో కీలక నిర్ణయాలు తీసుకోవాలి. అంతటి వ్యక్తి 'జాన్ టర్నస్' అని వినిపిస్తోంది. జాన్ టర్నస్.. యాపిల్ కంపెనీలో హార్డ్‌వేర్ ఇంజనీరింగ్ వైస్ ప్రెసిడెంట్. ఆయన దాదాపు 24 సంవత్సరాలుగా యాపిల్‌లో ఉంటూ.. కీలక పదవులను చేపట్టారు. ఈయన వ్యూహాలు కూడా హార్డ్‌వేర్ పాత్రకు మించి ఉంటాయి. ప్రస్తుతం ఈయన వయసు 50 ఏళ్లు. యాపిల్ సీఈఓగా బాధ్యతలు తీసుకున్నప్పుడు టిక్ కుక్ వయసు 50 సంవత్సరాలే. జాన్ టర్నస్‌కు టిమ్ కుక్ దగ్గర మంచి పేరు ఉంది. ఈయన యాపిల్ మొట్టమొదటి కొత్త ఐఫోన్ ఫారమ్ ఫ్యాక్టర్ అయిన ఐఫోన్ ఎయిర్‌ను పరిచయం చేశారు. ఈయన ఐఫోన్ 17 లాంచ్ సందర్భంగా లండన్‌లోని యాపిల్ రీజెంట్ స్ట్రీట్ స్టోర్‌లో కస్టమర్లను కూడా పలకరించారు. ఇలాంటి కారణాల వల్ల కుక్ స్వయంగా అతన్ని ఎక్కువగా విశ్వసిస్తారని సన్నిహిత వర్గాలు చెబుతాయి. అయితే సీఈఓ బాధ్యతల నుంచి వైదొలిగే అంశం గురించి టిమ్ కుక్ ఇప్పటివరకు ఎలాంటి ప్రస్తావన చేయలేదు.




## 5 లక్షల ఎలక్ట్రిక్ స్కూటర్లు.. ఏథర్ మైలురాయి

**బెంగళూరు:** దేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ వాహన ఉత్పత్తిలో సరికొత్త మైలురాయిని అధిగమించింది. తమిళనాడులోని హోసూర్‌లో ఉన్న తమ తయారీ ప్లాంట్ నుండి 5 లక్షలవ వాహనాన్ని రోల్‌అవుట్ చేయడం ద్వారా ఒక ముఖ్యమైన ఉత్పత్తి మైలురాయిని సాధించినట్లు ఏథర్ ప్రకటించింది. ఈ మైలురాయి వాహనం ఏథర్ ఫ్లాగ్‌షిప్ ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా. "5,00,000 స్కూటర్లను అధిగమించడం ఏథర్‌కు ఒక ప్రధాన మైలురాయి. మా మొట్టమొదటి ప్రోటోటైప్ నుండి నేటి వరకు, మా ప్రయాణం కేవలం వాహనాలను నిర్మించడం మాత్రమే కాదు, స్కేలబుల్, నమ్మకమైన, స్థిరమైన తయారీ వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించింది" అని ఏథర్ ఎనర్జీ సహవ్యవస్థాపకుడు, సీటీవో స్వప్నిల్ జైన్ పేర్కొన్నారు. ఏథర్ ప్రస్తుతం తమిళనాడులోని హోసూర్‌లో రెండు తయారీ కేంద్రాలను నిర్వహిస్తోంది. ఒకటి వాహన అసెంబ్లీ కోసం, మరొకటి బ్యాటరీ ఉత్పత్తి కోసం. హోసూర్ ప్లాంట్ సంవత్సరానికి 4,20,000 స్కూటర్ల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉంది. పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, ఏథర్ తన మూడవ తయారీ కేంద్రాన్ని మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో ఏర్పాటు చేస్తోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

సోమవారం ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైం దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి భారీ లాభాలను చవిచూశాయి. సెన్సెక్స్ 582.95 పాయింట్లు లేదా 0.72 శాతం లాభంతో 81,790.12 వద్ద.. నిఫ్టీ 183.40 పాయింట్లు లేదా 0.74 శాతం లాభంతో 25,077.65 వద్ద నిలిచాయి. అట్లాంటా, ఇండ్‌బ్యాంక్ మర్చంట్ బ్యాంకింగ్ సర్వీసెస్, ఏఏఏ టెక్నాలజీస్, ఓరియంట్ టెక్నాలజీస్, తారా చంద్ ఇన్ఫ్రాలాజిస్టిక్ సొల్యూషన్స్ లిమిటెడ్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరగా.. సిగ్మా సాల్వ్, హెమిస్ఫియర్ ప్రాపర్టీస్ ఇండియా, సైబర్‌టెక్ సిస్టమ్స్ అండ్ సాఫ్ట్‌వేర్, మాస్టర్ ట్రస్ట్, ప్రోజోన్ రియాల్టీ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి.





# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



## హైదరాబాద్‌లో ప్రారంభమైన రీఫర్ రైలు సర్వీస్

ఇండియా ఫార్మాస్యూటికల్ లాజిస్టిక్స్‌ను ప్రోత్సహించడంలో భాగంగా.. డీపీ వరల్డ్, హైదరాబాద్‌లో మొట్టమొదటి స్పెషల్ రీఫర్ రైలును ప్రారంభించింది. తిమ్మాపూర్ నుంచి నవా షెవా మధ్య దీని సేవలను అందిస్తుంది. తక్కువ ఉష్ణోగ్రతల వద్ద తరలించాల్సిన వస్తువులను.. ఈ రీఫర్ రైలు ద్వారా సరఫరా చేస్తారు. ఫార్మా ఎగుమతులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వారానికి ఒకసారి మాత్రమే ప్రయాణించే ఈ రైలులో 43 రిఫ్రిజిరేటెడ్ కంటైనర్‌లు ఉంటాయి. ఇది నెలకు నాలుగుసార్లు ప్రయాణిస్తుంది. స్పెషల్ ట్రైన్ ప్రారంభించడం వల్ల.. 43 ట్రక్కుల అవసరం తగ్గడం మాత్రమే కాకుండా.. రోడ్డుపై రద్దీ కూడా కొంత తగ్గుతుంది. కార్బన్ ఉద్గారాలు కూడా 70 శాతం వరకు తగ్గుతాయి. ప్రతి కంటైనర్ ఖచ్చితమైన



ఉష్ణోగ్రతను కలిగి ఉండటం కోసం.. కావలసిన ఏర్పాట్లను చేశారు. సాంకేతిక నిపుణులు దీనిని పర్యక్షిస్తూ ఉంటారు. కాబట్టి దీని ద్వారా వస్తువులను సురక్షితంగా గమ్యం చేర్చవచ్చు.

## శబరిమల స్వర్ణ కుంభకోణం: సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం

**కొచ్చి:** కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ బంగారు తాపడం పనుల్లో జరిగిన భారీ అక్రమాలపై కేరళ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఆలయ ద్వారపాలకుల విగ్రహాల బంగారు తాపడంలో బంగారం బరువు తగ్గడం, ఆభరణాల నిర్వహణలో జరిగిన అక్రమాలపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'స్వర్ణ కుంభకోణం'పై ఏర్పాటైన సిట్‌కు కేరళ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) హెచ్ వెంకటేష్ నేతృత్వం వహిస్తారు. ఈ కుంభకోణంలో అవినీతి పాల్పడింది కేవలం ఉన్నికృష్ణన్ పొట్టి మాత్రమే కాదని, దేవాలయ ఆస్తులను నిర్వహించే దేవస్వం బోర్డు అధికారుల ప్రమేయం కూడా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది .ఈ కేసులో ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) కింద శిక్షార్హమైన పలు నేరాలు జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని కోర్టు పేర్కొంది. సిట్ ఈ కుంభకోణంపై అత్యంత నిజాయితీతో, గోప్యంగా దర్యాప్తు నిర్వహించాలని, అసలు దోషులను బయటికి తీసుకురావాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వివాదానికి బలం చేకూర్చే ఒక కీలక అంశాన్ని హైకోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. 2019 డిసెంబర్ 9న ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) అధ్యక్షుడికి పంపిన ఒక ఈ మెయిల్‌ను కోర్టు పరిశీలించింది. శబరిమల గర్భగుడి, ద్వారపాలకుల విగ్రహాల బంగారు పనులు పూర్తయిన తర్వాత తన వద్ద కొంత అదనపు బంగారు పలకలు మిగిలాయని పొట్టి ఆ ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. ఆ అదనపు బంగారాన్ని ఒక పేద అమ్మాయి పెళ్లి కోసం వినియోగించడంపై దానిలో అభిప్రాయం కోరారు. ఈ ఈ



మెయిల్ చూస్తుంటే పొట్టి వద్ద మిగులు బంగారం ఉన్నట్లు స్పష్టమవుతోందని, అందుకే ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఆలయ పవిత్రతను కాపాడేందుకు దేవాలయ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు సిట్ దర్యాప్తు కీలకంగా మారనుంది.

## వరదలకు మానవ నిర్మిత విపత్తే కారణం: మమతా బెనర్జీ

**కోల్‌కతా:** రాష్ట్రంలో సంభవించిన వరదలకు, ముఖ్యంగా ఉత్తర బెంగాల్‌లో తలెత్తిన దుర్భర పరిస్థితులకు దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) కారణమంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వరదలను ఆమె మానవ నిర్మిత విపత్తుగా అభివర్ణించారు. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ఎటువంటి సమన్వయం లేకుండా రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడమే ఈ పరిస్థితికి కారణమని మమతా ఆరోపించారు. శనివారం నుంచి నమోదవుతున్న రికార్డు స్థాయి వర్షపాతం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న డార్జిలింగ్, చుట్టుపక్కల ప్రాంతాలలో డీవీసీ చేపట్టిన చర్యలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేశాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలు, కొండచరియలు విరిగిపడిన కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రూ. ఐదు లక్షల పరిహారం, ఒకరికి హోమ్‌గార్డ్ ఉద్యోగం ప్రకటించారు. డబ్బుతో ప్రాణ నష్టాన్ని పూడ్చలేమని, అయితే ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని ఆమె తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు బాగ్డోగ్రాకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడిన మమతా బెనర్జీ డీవీసీపై పలు ఆరోపణలు చేశారు. జార్ఖండ్‌ను వరదల నుంచి రక్షించేందుకు డీవీసీ మైథాన్, పాంచెట్ రిజర్వాయర్ల నుంచి ఇష్టం వచ్చినట్లుగా నీటిని విడుదల చేసిందని, ఇది దిగువ ప్రాంతమైన బెంగాల్‌లో పరిస్థితిని మరింత దారుణంగా మార్చిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. కేవలం 12 గంటల్లో 300 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని. దీని కారణంగా హైవేలు,



వంతెనలు, ఇళ్లు ధ్వంసమయ్యాయన్నారు. కాగా డార్జిలింగ్‌లోని మిరిక్, సుఖియాపోఖ్రి, జోరెబంగ్లో, అలాగే జల్‌పాయ్‌గురి జిల్లాలోని నాగర్‌కట వరద ప్రభావిత ప్రాంతాలలో ఉన్నాయని వార్తా సంస్థ పీటీఐ తెలిపింది. ఇప్పటివరకు ఉత్తర బెంగాల్ వరదలలో 23 మంది మృతి చెందారని మమత తెలిపారు. డార్జిలింగ్, మిరిక్, కాలింపాంగ్‌లలో 18 మంది, నాగర్‌కటలో ఐదుగురు మృతి చెందారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు. కాగా వరద ప్రభావిత జిల్లాల్లో చిక్కుకుపోయిన పర్యాటకులను తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం 45 బస్సులను ఏర్పాటు చేసింది. ఇప్పటికే దాదాపు 500 మంది పర్యాటకులను తరలించామని, మరో 250 మందికి సిలిగురిలో వసతి కల్పిస్తామని సీఎం తెలిపారు. డైమండ్ హార్బర్ నుండి తప్పిపోయిన ఒక వ్యక్తి మినహా మిగిలిన పర్యాటకులందరినీ రక్షించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. చిక్కుకుపోయిన పర్యాటకుల నుంచి డబ్బులు వసూలు చేయవద్దని, గదులు ఖాళీ చేయమని ఒత్తిడి చేయవద్దని హోటళ్లను ప్రభుత్వం ఆదేశించింది. ఆ ఖర్చులను తామే భరిస్తామని ప్రభుత్వం హామీనిచ్చింది.

## బీహార్ ఎన్నికల్లో ఆప్..

### తొలి జాబితా ప్రకటించిన కేజ్రీవాల్

**పట్నా:** బీహార్‌లో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) సోమవారం నాడు బీహార్ ఎన్నికల్లో పోటీచేసే 11 మంది అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. బీహార్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు 'ఆప్' గత జూలైలో ప్రకటించింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆ పార్టీ ఇండియా కూటమిలో భాగమైనప్పటికీ, బీహార్ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. 'ఆప్' సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ కూడా బీహార్ ఎన్నికల్లో పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ధృవీకరించారు. బీహార్ ఎన్నికల్లో పోటీచేయబోయే 11 మంది అభ్యర్థుల జాబితా..

డాక్టర్ మీరా సింగ్ బెగుసరాయ్ (బెగుసరాయ్)
యోగి చౌపాల్ కుశేశ్వరస్థాన్ (దర్భంగా)
అమిత్ కుమార్ సింగ్ తారయ్య (సరణ్)
భాను భారతీయ కస్బా (పూర్ణియ)
శుభదా యాదవ్ - బేనిపట్టి (మధుబని)
అరుణ్ కుమార్ రజక్ ఫుల్వారీ షరీఫ్ (పట్నా)
డాక్టర్ పంకజ్ కుమార్ బంకీపూర్ (పట్నా)
అష్రఫ్ ఆలం కిషన్‌గంజ్ (కిషన్‌గంజ్)
అఖిలేష్ నారాయణ్ ఠాకూర్ పరిహార్ (సీతామర్హి)
అశోక్ కుమార్ సింగ్ గోవింద్‌గంజ్ (మోతిహారి)
మాజీ కెప్టెన్ ధరమ్‌రాజ్ సింగ్ బక్సర్ (బక్సర్)



**2020 బీహార్ ఎన్నికల ఫలితాలు ఇలా..**

మునుపటి (2020) బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. మొదటి దశ అక్టోబర్ 28, రెండవ దశ నవంబర్ 3, మూడవ దశ నవంబర్ 7. ఫలితాలు నవంబర్ 10 న ప్రకటించారు. భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) వెల్లడించిన వివరాల ప్రకారం, 2020 బీహార్ ఎన్నికల్లో మొత్తం పోలింగ్ శాతం 57.05గా ఉంది. మొదటి దశలో 55.68 శాతం, రెండవ దశలో 55.70 శాతం మూడవ దశలో 59.94 శాతం నమోదయ్యాయి. నాటి బీహార్ ఎన్నికల్లో అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) 125 సీట్లను గెలుచుకుని విజయం సాధించింది. రాష్ట్రీయ జనతాదళ్ నేతృత్వంలోని మహా కూటమి 110 అసెంబ్లీ నియోజకవర్గాలను గెలుచుకుంది.

## మోదీ ఒడిలో తేజస్వి ఓటర్లు

### ఒవైసీ సంచలన వ్యాఖ్యలు

**పట్నా:** బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఏఐఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ యాక్టివ్‌గా మారారు. సోమవారం మధుబని జిల్లాలోని జీరో మైల్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తేజస్వీ యాదవ్‌పై మాటల దాడి చేశారు. వీరి వలనే బీజేపీ గెలుస్తుందని ఆరోపించారు. తేజస్వి ఓటర్లు మోదీ ఒడిలో కూర్చుని టీ తాగుతున్నందున బీజేపీనే గెలుస్తుందని ఆయన అన్నారు. వారు తమ ఓటర్లను ఒప్పించలేక, అందుకు బదులుగా ఒవైసీని నిందిస్తున్నారన్నారు. తేజస్విని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీరు ఇలాగే అహంకారంతో వ్యవహరిస్తూ ఉంటే, బీహార్ ప్రజలు మిమ్మల్ని క్షమించరని ఆయన అన్నారు. ముస్లిం సమాజం తమ సొంత నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకునే వరకు, వారి సమస్యలను పరిష్కరించలేమని ఎంపీ వ్యాఖ్యానించారు. బీహార్ జనాభాలో ముస్లింలు 19 శాతం ఉన్నారని, వీరు లేకుండా ఏ ప్రభుత్వాన్నీ ఏర్పాటు చేయలేమని, ఎటువంటి రాజకీయ నిర్ణయం తీసుకోలేమని ఒవైసీ అన్నారు. ఏఐఎంఐఎం చేస్తున్న పోరాటంలో ప్రజల మద్దతు చాలా అవసరమన్నారు. బీహార్‌లో నితీష్ కుమార్ తిరిగి అధికారంలోకి రావాలని కోరుకోవడం లేదన్నారు. బీహార్‌లో 60 శాతం జనాభా 25 సంవత్సరాల కంటే



తక్కువ వయస్సు గలవారేనని, ఓటర్లు ఓటు వేసేముందు యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. తాము కాంగ్రెస్‌కు, లాలూ యాదవ్‌లకు లేఖ రాశామని, తమతో పొత్తు పెట్టుకుని తమకు ఆరు సీట్లు ఇవ్వాలని కోరుతున్నామని ఒవైసీ తెలిపారు. మీరు అధికారంలోకి వస్తే మా ఎమ్మెల్యేలను మంత్రులను చేయనవసరం లేదని, బీజేపీ మతతత్వాన్ని ఎదుర్కోవాలనేదే తమ డిమాండ్ అని అన్నారు. వారు తమ వినతిని అంగీకరించలేదన్నారు. ఎన్నికల ఫలితం భిన్నంగా ఉంటే, మోదీ.. బీహార్‌కు రాకుండా ఎవరు అడ్డుకుంటున్నారో అందరికీ అర్థం అవుతుందన్నారు.




# అప్పటికప్పుడే తీసుకున్న నిర్ణయమది: రష్మిక

టాలీవుడ్‌లో ప్రస్తుతం ఆ ఇద్దరి పేర్లే తెగ వైరలవుతున్నాయి. ఆ జంట మరెవరో కాదు.. నేషనల్ క్రష్ రష్మిక.. రౌడీ హీరో విజయ్ దేవరకొండ. ఇటీవలే వీరిద్దరికీ ఎంగేజ్‌మెంట్ జరిగినట్లు వార్తలొస్తున్నాయి. కానీ దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి అఫీషియల్ ప్రకటనైతే రాలేదు. వీరిద్దరిపై ఎప్పటి నుంచో డేటింగ్ రూమర్స్ వస్తున్నప్పటికీ ఒక్కరు కూడా రియాక్ట్ అవ్వలేదు. తాజాగా నిశ్చితార్థం విషయంలోనూ అదే జరిగింది. ఎంగేజ్‌మెంట్ చేసుకున్న విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. ఇక ఈ సంగతి పక్కన పెడితే రష్మిక నటించిన రెండు సినిమాలు రిలీజ్‌కు సిద్ధమవుతున్నాయి. అందులో ఒకటి థామా.. మరొకటి ది గర్ల్‌ఫ్రెండ్. ఈ నేపథ్యంలో రష్మిక చేసిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. లేటెస్ట్‌గా రిలీజైన థామా సాంగ్ గురించి రష్మిక పోస్ట్ పెట్టారు. ఆ సాంగ్ రూపొందించడం వెనక ఉన్న స్టోరీని వివరిస్తూ పోస్ట్ పెట్టారు.

ఇదంతా దర్శకనిర్మాతలు అనుకోకుండా తీసుకున్న నిర్ణయమని తెలిపారు. ఆయుష్మాన్ ఖురానా హీరోగా వస్తోన్న థామా నుంచి ఇటీవల నువ్వు నా సొంతమా అనే సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటలో రష్మిక తన అందంతో డ్యాన్స్‌తో అభిమానులను అలరించింది. తాజాగా ఈ పాట వెనక ఉన్న ఓ ఆసక్తికర విషయాన్ని ఫ్యాన్స్‌తో పంచుకుంది. ఇంతకీ అదేంటో తెలుసుకుందాం. రష్మిక తన పోస్ట్‌లో రాస్తూ.. 'మేము ఓ అందమైన ప్రదేశంలో దాదాపు 12 రోజుల పాటు షూటింగ్ చేశాం. అయితే షూట్ చివరి రోజు మా దర్శకనిర్మాతలకు ఓ ఆలోచన వచ్చింది. ఈ ప్లేస్ ఇంత బాగుంది కదా మనం ఇక్కడ పాట ఎందుకు చేయకూడదని అన్నారు. ఆ ఆలోచన మా అందరికీ నచ్చింది. ఆ లొకేషన్ అందంగా ఉండడంతో మూడు, నాలుగు రోజుల్లోనే పాటను పూర్తి చేశాం. మేము ప్లాన్ చేసిన వాటికంటే ఇది చాలా బాగా వచ్చింది. ఈ పాటలో భాగమైన వారందరికీ అభినందనలు. మీరంతా కూడా థియేటర్‌లో ఈ సాంగ్‌ను ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా' అంటూ సాంగ్ స్టిల్స్‌ను షేర్ చేశారు. కాగా.. ఈ హారర్ మిస్టరీ రొమాంటిక్ కామెడీగా తెరకెక్కిన ఈ చిత్రానికి ముంజ్యా ఫేమ్ ఆదిత్య సర్పోత్థార్ దర్శకత్వం వహించారు.

## నాలుగేళ్ల తర్వాత ఫీల్డ్‌లోకి దిగుతున్న రోషన్




టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం డైరెక్ట్ చేస్తున్న మూవీ 'ఛాంపియన్'. సుమారు నాలుగేళ్ల తర్వాత రోషన్ మళ్లీ వెండితెరపైకి రానున్నాడు. ఈ క్రమంలో ఛాంపియన్ విడుదల పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నాయి. స్పోర్ట్స్ నేపథ్యంలో ఈ సినిమాపై రోషన్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. సుమారు 50కి పైగా కథలను రిజెక్ట్ చేసి ఫైనల్‌గా ఈ స్టోరీని ఆయన ఎంపిక చేసుకున్నాడు. ఆపై ఈ చిత్రాన్ని స్వప్న దత్ నిర్మిస్తుండంతో అంచనాలు బాగానే ఉన్నాయి. పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కిన ఛాంపియన్ సినిమాను క్రిస్టమస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ నెటిజన్లను కూడా మెప్పించింది. ఇందులో రోషన్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ కోసం రోషన్ మేకోవర్ చాలా కొత్తగా ఉండటంతో ఈసారి భారీ హిట్ కొడతాడని నెటిజన్లు కూడా అభిప్రాయం చెందుతున్నారు.




## విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం

**టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ కారు ప్రమాదం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదం నుంచి విజయ్ సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనలో కారు స్వల్పంగా దెబ్బతిన్నట్లు సమాచారం.**

# ఆడిషన్ రావడమే గొప్ప!

**'కేజీఎఫ్' సినిమాతో పాన్ ఇండియా బ్యూటీగా గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ శ్రీనిధి శెట్టి. యశ్ సరసన నటించిన ముద్దుగుమ్మ తన గ్లామర్‌తోనూ అభిమానులను ఆకట్టుకుంది. కేజీఎఫ్ తర్వాత నాని హీరోగా వచ్చిన హిట్ -3 మూవీలో కనిపించింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో 'తెలుసు కదా' అనే తెలుగు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూకు హాజరైంది. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి జంటగా వస్తోన్న రామాయణ చిత్రంలో ఛాన్స్ గురించి క్లారిటీ ఇచ్చింది. సీతగా సాయి పల్లవి చేస్తోన్న రోల్‌ను రిజెక్ట్ చేశానన్న వార్తలపై శ్రీనిధి శెట్టి స్పందించింది. ఆడిషన్‌కు వెళ్లిన మాట నిజమే కానీ.. తాను ఆ పాత్రకు ఎంపిక కాలేదని తెలిపింది. సీత రోల్‌కు ఎవరైతే సెట్ అవుతారో నిర్మాతలు డిసైడ్ చేశారని వెల్లడించింది. ఆ మూవీ ఆడిషన్‌కు వెళ్లడమే తనకు గొప్ప గౌరవమని ఆనందం వ్యక్తం చేసింది. అంత పెద్ద రోల్‌కు నేను ఆడిషన్ ఇచ్చినందుకు గర్వంగా ఉందని తెలిపింది. సీత పాత్రకు ఆడిషన్‌లో నన్ను సెలెక్ట్ చేయలేదని.. అంతకుమించి ఏం జరగలేదని శ్రీనిధి బ్యూటీ చెప్పింది. నేను ఎంపిక కాకపోయినా.. సౌత్ నుంచి సాయి పల్లవిని తీసుకోవడం నాకు ఆనందంగా అనిపించిందన్నారు. అంతే కానీ ఈ పాత్రను తాను రిజెక్ట్ చేయలేదని కేజీఎఫ్ భామ చెప్పుకొచ్చింది. శ్రీనిధి కెరీర్ విషయానికొస్తే.. 2018 నుంచి ఇప్పటివరకు ఐదు సినిమాలు మాత్రమే చేసింది. కేజీఎఫ్ రెండు పార్ట్స్ హిట్ అయ్యాయి. తమిళంలో విక్రమ్ సరసన 'కోబ్రా' చేసింది. ఇది ఫ్లాప్ అయింది. తెలుగులో నానితో చేసిన 'హిట్ 3' ఆకట్టుకుంది. ప్రస్తుతం టాలీవుడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ చిత్రం 'తెలుసు కదా'లో ఓ హీరోయిన్‌గా చేసింది.**



# రొమాంటిక్ పాత్రలు చేయాలనుంది

దక్షిణాదిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ శ్రద్ధ శ్రీనాథ్. ఈమె తొలిసారిగా నటించిన వెబ్ సిరీస్ 'ది గేమ్: యు నెవర్ ప్లే ఎలోన్'. సంతోష్ ప్రతాప్ కథానాయకుడిగా నటించిన ఈ వెబ్ సిరీస్‌ను దర్శకుడు రాజేష్ ఎం. సెల్వ రూపొందించారు. దసరా పండుగ సందర్భంగా ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై స్ట్రీమ్ అవుతోంది.

**వెబ్ సిరీస్**

ఈ సందర్భంగా శ్రద్ధ శ్రీనాథ్ మాట్లాడుతూ.. ఈ సిరీస్‌లో తాను, సంతోష్ ప్రతాప్ గేమ్ డెవలపర్స్‌గా నటించామని చెప్పారు. గేమ్ డెవలపర్స్ అయిన తమను సామాజిక మాధ్యమాలు ఎలా బాధింపునకు గురిచేశాయి? తమ చుట్టూ ఉన్న వారిని ఎలా సమస్యల వలయంలో చిక్కుకునేటట్లు చేశాయి? అనే ఆసక్తికరమైన అంశాలతో రూపొందిన వెబ్ సిరీస్ ది గేమ్ అని చెప్పారు. 7 ఎపిసోడ్స్‌తో కూడిన ఈ సిరీస్ కోసం యూనిట్ అంతా ఎంతగానో శ్రమించినట్లు చెప్పారు.

**నాకు అదే ముఖ్యం**

తాను అధికంగా పద్ధతిగల పాత్రల్లో నటించడానికి కారణం.. తనను ప్రేక్షకులు అలాంటి పాత్రల్లో చూడాలని కోరుకోవడమే అన్నారు. అయితే తనకు లవ్, రొమాన్స్‌తో పాటు సీక్రెట్ ఏజెంట్ వంటి అడ్వెంచర్, థ్రిల్లర్, యాక్షన్ కథాచిత్రాల్లోనూ యాక్ట్ చేయాలని ఆశగా ఉందన్నారు. ఎక్కువ సినిమాలు చేయడం లేదని కొందరు అడుగుతున్నారని.. తనకు ఎక్కువ చిత్రాలు నటించడం లక్ష్యం కాదని పేర్కొన్నారు. చేసింది తక్కువ సినిమాలే అయినా అందులో మంచిగా నటించి అభిమానులను అలరించడమే ముఖ్యమని పేర్కొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com